
వాయిస్ అఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
ఆదివారం, నవంబరు 9, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## పడిపోయిన గాలి నాణ్యత ప్రమాణాలు.. రెడ్ జోన్‌లోకి ఢిల్లీ



దేశ రాజధాని ఢిల్లీ, ఎన్‌సీఆర్‌లో గాలి నాణ్యత ప్రమాణాలు దారుణంగా పడిపోయాయి. గడిచిన 24 గంటల్లో పలు ప్రాంతాల్లో కాలుష్య తీవ్రత 400 (గాలి నాణ్యత సూచిక) దాటింది. శీతాకాలం ఆరంభమవ్వడంతో గాలి నాణ్యత ప్రమాణాలు మరింతగా పడిపోయాయని, పలు ప్రాంతాల్లో తీవ్ర కాలుష్యం నమోదైందని కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు తెలిపింది. ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో 400 దాటగా, గ్రేటర్ నోయిడాలో గాలి నాణ్యత 354, ఘజియాబాద్‌లో 339గా ఉన్నట్లు కాలుష్య నియంత్రణ బోర్డు వెల్లడించింది.

# గజగజలాడిస్తున్న చలి

**వ్యవసాయం, ఆరోగ్యం, రవాణా రంగాలపై ప్రతికూల ప్రభావం**

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణుల హెచ్చరిక**

**చలి దెబ్బ తట్టుకునే ఏర్పాట్లకు ప్రభుత్వ పిలుపు**

**రాత్రిపూట ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోతున్నాయి**



హైదరాబాద్: తెలంగాణలో ఈ ఏడాది శీతాకాలం అనూహ్యంగా వేగం పెంచుకుంది. గత వారం నుంచి ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా 11-13 డిగ్రీల వరకు పడిపోయాయి. ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం, మెదక్ ప్రాంతాల్లో తెల్లవారుజామున చల్లని గాలులు కమ్ముకుని పొగమంచు అలుముకుంది. హైదరాబాద్‌లోనూ సాధారణంగా 20 డిగ్రీల వద్ద ఉండే రాత్రి ఉష్ణోగ్రతలు ఇప్పుడు 16?-17 డిగ్రీలకు తగ్గాయి. వాతావరణ శాఖ ప్రకారం, ఈ మార్పుకు ఉత్తర గాలుల ప్రభావం ప్రధాన కారణం. దక్షిణ తూర్పు వాతావరణంలో

(మిగతా 2వ పేజీలో)



## జూబ్లీహిల్స్‌లో పక్క నియోజకవర్గాల ఓటర్లను చేర్చారు: మహేశ్ కుమార్ గౌడ్

**ఈసీని గుప్పెట్లో పెట్టుకుని బీజేపీ అవకతవకలకు పాల్పడుతోందని విమర్శ**

**ఎన్నికల సంఘాన్ని బీజేపీ ప్రభావితం చేస్తోందన్న టీపీసీసీ చీఫ్**

**మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో జనాభిప్రాయం ప్రకారం ఫలితాలు రాలేదన్న మీనాక్షి**

హైదరాబాద్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పక్క నియోజకవర్గాల ఓటర్లను చేర్చారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఈసీని గుప్పెట్లో పెట్టుకుని బీజేపీ అవకతవకలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. దీనిని రాహుల్ గాంధీ ఇదివరకే ఆధారాలతో సహా నిరూపించారని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కలిసి ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సంఘాన్ని బీజేపీ ప్రభావితం చేస్తోందని ఆరోపించారు. హర్యానాలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అందరూ భావించారని, కానీ అక్కడ బీజేపీ గెలుపొందిందని గుర్తు చేశారు. హర్యానాలో 25 లక్షల నకిలీ ఓట్లు ఉన్నాయని, ఒకే మహిళ ఫొటోతో వంద ఓట్లు ఉన్నాయని ఆరోపించారు. ఇతర రాష్ట్రాలలోని వ్యక్తులను సైతం ఓటర్లుగా చేర్చినట్లు తెలిపారు. బీహార్‌లో తమకు బలం లేని చోట బీజేపీ ఓట్లను

(మిగతా 2వ పేజీలో)



## ఫేక్ ప్రచారం పట్ల అప్రమత్తంగా ఉండాలి: సీఎం చంద్రబాబు

**ప్రతి ప్రజాప్రతినిధి వారానికోసారి 'ప్రజా వేదిక' నిర్వహించాలని స్పష్టీకరణ**

**కొత్తగా వచ్చిన వారి కన్నా పార్టీ సీనియర్లకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచన**

**పింఛన్లు, సంక్షేమ కార్యక్రమాల్లో నేతలు తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశం**

**ప్రతి ఒక్కరి పనితీరుపై తన వద్ద సమాచారం ఉందన్న ముఖ్యమంత్రి**

అమరావతి: వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారి కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ కార్యాలయ విభాగాలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన నేతలకు కీలక దిశానిర్దేశం చేశారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం, మొంథా తుపాను సహాయక చర్యలపై వైసీపీ అసత్యాలు ప్రచారం చేస్తోందని చంద్రబాబు మండిపడ్డారు. పేదలకు మెరుగైన వైద్యం, విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే, దానిని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తుపాను సమయంలో ప్రభుత్వం బాధితులకు అండగా నిలిస్తే, జగన్ విషం చిమ్ముతున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా ప్రజా సేవలో నిబద్ధతతో వ్యవహరించాలని నేతలకు హితవు పలికారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి వారంలో ఒక రోజు కచ్చితంగా 'ప్రజా వేదిక' కార్యక్రమం నిర్వహించి అర్జీలు స్వీకరించాలని ఆదేశించారు. నియోజకవర్గ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా, ఆ తర్వాత రాష్ట్ర స్థాయిలో పరిష్కరించే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని గుర్తుచేశారు. ఇటీవల ఎమ్మెల్యేలు నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమానికి

(మిగతా 2వ పేజీలో)

## ప్రజల దృష్టి మరల్చేందుకే నాపై రేవంత్‌రెడ్డి ఆరోపణలు: కిషన్‌రెడ్డి

**ఎన్నికల హామీల అమలులో రేవంత్ విఫలమయ్యారన్న కిషన్ రెడ్డి**

**హైకమాండ్‌కు భయపడే కేసీఆర్‌పై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణ**

**తెలంగాణ అభివృద్ధిపై చర్చకు రావాలని రేవంత్, కేసీఆర్‌కు సవాల్**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే ప్రజల దృష్టిని మరల్చడానికి తనపైన, బీజేపీపైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు? ఆ హామీలను ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలి. ఆ విషయం పక్కన పెట్టి బీఆర్ఎస్, బీజేపీ కలిసిపోయాయని

(మిగతా 2వ పేజీలో)

## తెలంగాణ చరిత్రలోనే ఒకేసారి అత్యధిక రహదారి పనులు ప్రారంభం


**రూ.60,799 కోట్లతో నిర్మాణం, మరో రూ.28 వేల కోట్ల ప్రాజెక్టులు ప్రతిపాదనలో**

**హైదరాబాద్-విజయవాడ రహదారి 8 లేన్లుగా విస్తరణ**

**రీజినల్ రింగ్ రోడ్, ఎలివేటెడ్ కారిడార్‌లతో రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది**

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి**





## జీ-20 సదస్సును బహిష్కరిస్తున్నాం : ట్రంప్ సంచలన ప్రకటన

## కాంగ్రెస్‌ను ఓడిస్తేనే హామీలన్నీ అమలు

**మీ వేలితోనే మీ కన్ను పొడుచుకోవద్దు**

**రాష్ట్రంలో కొత్త తుపాను రాబోతోంది**

**కత్తి మాచేతికివ్వండి.. మీ తరపున ని యుద్ధం చేస్తామని ప్రజలనుద్దేశించి వ్యాఖ్య**

**ఎర్రగడ్డ రోడ్‌షోలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



హైదరాబాద్: 'ఒక్కసారి అవకాశమిస్తేనే నాశనం చేసిన., మళ్లీ అవకాశమిస్తే సర్వనాశనం చేస్తా'అంటున్న రేవంత్‌రెడ్డికి అవకాశమిస్తే మీ వేలితోనే మీ కన్ను పొడుచుకున్నట్లవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలనుద్దేశించి వ్యాఖ్యానించారు. శనివారం రాత్రి పార్టీ అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రగడ్డ డివిజన్‌లో మాట్లాడుతూ మీ ఓటుతో కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే తీర్పునివ్వాలని పిలుపునిచ్చారు. ఈ నెల 14న మీ సత్తా చూపాలని, బీఆర్ఎస్ గెలుపుతో రాష్ట్రంలో కొత్త తుపాను రానుందని వ్యాఖ్యానించారు. గెలుపు అనే కత్తిని మాచేతికిస్తే మీ తరపున యుద్ధం చేస్తామన్నారు. 'పుట్టిన బిడ్డ నుంచి పండు ముదుసలి వరకు అందరినీ మోసం చేసిన కాంగ్రెస్‌కా.. లేక పేదల బతుకులు

(మిగతా 2వ పేజీలో)



## కాలినడకన మామండూరు అడవుల్లో తిరిగిన మంత్రి పవన్ కల్యాణ్

**అడవిలో 4 కిలోమీటర్లకు పైగా ప్రయాణం, 2 కిలోమీటర్ల కాలినడక**

**ఎర్రచందనం, అరుదైన మొక్కల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్న పవన్**

**రిజర్వ్ ఫారెస్ట్ వాచ్ టవర్ నుంచి అటవీ ప్రాంతం పరిశీలన**

**ఎర్రచందనం స్మగ్లింగ్, నిరోధక చర్యలపై అధికారులతో సమీక్ష**

**గుంటి మడుగు వాగు వద్ద కూర్చుని పరిసరాలను ఆసక్తిగా గమనించిన వైనం**

వాయిస్ టుడే

ఆదివారం, నవంబరు 9, 2025

# గజగజలాడిస్తున్న చలి

తేమ తగ్గిపోవడం, మాన్సూన్ తరువాత ఆకాశం మేఘరహితంగా మారడం వల్ల ఉష్ణత వేగంగా బయటికి వెళ్తోందని నిపుణులు చెబుతున్నారు.

**శీతాకాలం రూపం మారింది, పొద్దున్నే కక్కుర్తి చలి**

వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నదేమిటంటే – తెలంగాణలో చలి స్థితి ఇప్పుడిప్పుడే ఒక కొత్త మలుపు తిరుగుతోంది. గతంలో డిసెంబర్– జనవరి నెలల్లో చలి మధ్యాహ్నం వరకూ కొనసాగుతుండేది. కానీ ఇప్పుడు రాత్రి నుండి తెల్లవారుజామునే అత్యధిక చలిగా మారుతోంది. పగలు మాత్రం ఉష్ణోగ్రతలు పెరిగి "తాత్కాలిక వేడి%–%చలి మిశ్రమం" ఏర్పడుతోంది. వాతావరణ విశ్లేషకులు దీన్ని "పోస్ట్%–%మాన్సూన్ షార్ప్ కూల్ స్పెల్" అని పేర్కొంటున్నారు. అంటే తక్కువ వ్యవధిలో ఎక్కువ చలి అనుభూతి చెందడం. ఈ పరిస్థితి పెరగడం వాతావరణ మార్పుల సంకేతమని వారు చెబుతున్నారు.

**వ్యవసాయం, ఆరోగ్యం, రవాణా రంగాలపై ప్రతికూల ప్రభావం**

ఈ ఆకస్మిక చలి రైతులకు తలనొప్పిగా మారింది. ముఖ్యంగా రబీ సీజన్ పంటలైన గోధుమ, పెసర, మినుము విత్తనాలు తడిమిన నేలలో సరిగా మొలకెత్తకపోవడం, చలికి వేరుశనగ, పత్తి వృద్ధి మందగించడం కనిపిస్తోంది. వాతావరణ మార్పుల కారణంగా పంటల పుష్పణ దశలో వ్యత్యాసం రావడంతో దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆరోగ్యపరంగా వృద్ధులు, పిల్లలు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. పొగమంచుతో కలిసిన చల్లని గాలులు శ్వాసకోశ సమస్యలను పెంచుతున్నాయి. ఆస్పత్రుల్లో దుమ్ము, దగ్గు, జలుబు కేసులు ఎక్కువవుతున్నాయి. రవాణా రంగం కూడా ప్రభావితమవుతోంది. తెల్లవారుజామున రహదారులపై పొగమంచు దట్టంగా కమ్ముకోవడంతో వాహనాల దృశ్యమానం తగ్గిపోతోంది. ట్రాఫిక్ పోలీసులు డ్రైవర్లను నెమ్మదిగా నడపాలని సూచిస్తున్నారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణుల హెచ్చరిక**

వాతావరణ నిపుణులు ప్రజలు ఈ మార్పులకు సిద్ధంగా ఉండాలని సూచిస్తున్నారు. రాత్రి సమయంలో తగినంత వెచ్చని దుస్తులు ధరించడం, గాలిచీలికలు లేకుండా ఇళ్ల తలుపులు మూయడం వంటి చిన్న జాగ్రత్తలు తీసుకోవాలని సలహా ఇస్తున్నారు. "ఉష్ణోగ్రతల్లో ఈ తక్షణ మార్పులు రోగనిరోధక శక్తిని ప్రభావితం చేస్తాయి. శ్వాస సమస్యలున్నవారు బయటకు తక్కువగా వెళ్లాలి" అని హైదరాబాదులోని ఎన్ఐఎమ్స్ వైద్యులు హెచ్చరిస్తున్నారు. నగర పరిధిలో వృద్ధులు, పిల్లలు, గర్భిణులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు.



ఇటీవలే తెలంగాణ వాతావరణ విభాగం ఇచ్చిన నివేదిక ప్రకారం, 2025లో రికార్డు స్థాయిలో ఉష్ణత వ్యత్యాసం నమోదైంది. గత ఐదేళ్లలో రాత్రి ఉష్ణోగ్రతలు సగటుగా 1.8ళీ%జ% తగ్గినట్లు రికార్డులు చూపుతున్నాయి. వాతావరణ మార్పులు ఒక్క వ్యక్తి సమస్య కాదు. రైతులు తమ పంటలను రక్షించుకోవడం, నగర ప్రజలు చలి నిరోధక చర్యలు తీసుకోవడం, ప్రభుత్వం సమయానుకూల సాయం చేయడం ్ ఈ మూడు సమన్వయంగా జరిగితేనే నష్టం తగ్గుతుంది. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈసారి కూడా తెలంగాణ శీతాకాలం రికార్డులు తిరగరాసే అవకాశముంది. కనుక ప్రజలందరూ ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# తెలంగాణ చరిత్రలోనే ఒకేసారి అత్యధిక రహదారి పనులు ప్రారంభం

**రూ.60,799 కోట్లతో నిర్మాణం, మరో రూ.28 వేల కోట్ల ప్రాజెక్టులు ప్రతిపాదనలో**

**హైదరాబాద్-విజయవాడ రహదారి 8 లేన్లుగా విస్తరణ**

**రీజినల్ రింగ్ రోడ్, ఎలివేటెడ్ కారిడార్‌లతో రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది**

**ప్రతి 15 రోజులకు సీఎం, డిప్యూటీ సీఎం సమీక్షతో వేగవంతమైన అమలు**

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి**

హైదరాబాద్: రాష్ట్ర చరిత్రలోనే రికార్డు స్థాయిలో రూ.60,799 కోట్ల వ్యయంతో రహదారి నిర్మాణాలు చేపడుతున్నట్లు రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రకటించారు. అదనంగా రూ.28 వేల కోట్లతో మన్ననూరు%–%శ్రీశైలం, ఫ్యూచర్ సిటీ%–%బందరు పోర్ట్ మధ్య గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రాజెక్టులు ప్రతిపాదనలో ఉన్నాయని తెలిపారు. ఈ మేరకు శనివారం మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రపంచ పెట్టుబడిదారులు తెలంగాణ వైపు ఆకర్షితులు కావడానికి మౌలిక సదుపాయాల ప్రగతి ముఖ్యమని పేర్కొన్నారు. అబ్దుల్లాపూర్ ఇండస్ట్రియల్ పార్కు నుంచి విజయవాడ వరకూ ఉన్న 4 లేన్ల జాతీయ రహదారిని 8 లేన్లుగా విస్తరించనున్నట్లు కోమటిరెడ్డి వెల్లడించారు. ప్రధాన రహదారిగా 6 లేన్లు, సర్వీస్ రోడ్లుగా 2 లేన్లు ఉండనున్నాయని చెప్పారు. ఈ నిర్మాణానికి రూ.10,400 కోట్ల ఖర్చు అవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రగతిని మలిచే రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) నిర్మాణానికి రూ.36,000 కోట్లు కేటాయించామని అన్నారు.



**గ్రామీణ రహదారుల విస్తరణ, హెచ్ఏఎం ప్రాజెక్టులు**

ఆరు లేన్ల ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టు అన్ని జిల్లాలను కలుపుతుందని తెలిపారు. రహదారులు లేని గ్రామాల్లో కొత్త రోడ్లు, సింగిల్ రోడ్లను డబుల్ లేన్లుగా విస్తరించడం జరుగుతుందని చెప్పారు. రూ.11,399 కోట్ల హెచ్ఏఎం ప్రాజెక్టుకు టెండర్లు త్వరలో ఆహ్వానించనున్నట్లు వెల్లడించారు. మన్ననూరు నుంచి శ్రీశైలం వరకు 52 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి రూ.8,000 కోట్ల ప్రాజెక్టు ప్రతిపాదనలు తుది దశలో ఉన్నాయని మంత్రి తెలిపారు. రహదారులపై ప్రమాదాలు తగ్గేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ పనులకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నల్లగొండ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి సీఎం, డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించనున్నారని తెలిపారు. ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రతి సారి కేంద్ర మంత్రులను కలుసి ఒత్తిడి తేవడం వల్లే రహదారుల రంగంలో విశేష ప్రగతి సాధ్యమైందని కోమటిరెడ్డి వివరించారు.

# కాలినడకన మామండూరు అడవుల్లో తిరిగిన మంత్రి పవన్ కల్యాణ్

**అడవిలో 4 కిలోమీటర్లకు పైగా ప్రయాణం, 2 కిలోమీటర్ల కాలినడక**

**ఎర్రచందనం, అరుదైన మొక్కల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్న పవన్**

**రిజర్వ్ ఫారెస్ట్ వాచ్ టవర్ నుంచి అటవీ ప్రాంతం పరిశీలన**

**ఎర్రచందనం స్మగ్లింగ్, నిరోధక చర్యలపై అధికారులతో సమీక్ష**

**గుంటి మడుగు వాగు వద్ద కూర్చుని పరిసరాలను ఆసక్తిగా గమనించిన వైనం**

ఏపీ ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. శనివారం నాడు తిరుపతి జిల్లాలోని మామండూరు అటవీ ప్రాంతాన్ని ఆయన సందర్శించి, అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. అటవీ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన నేరుగా అడవిలోకి వెళ్లి పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. పర్యటనలో భాగంగా పవన్ కల్యాణ్ అటవీ మార్గంలో నాలుగు కిలోమీటర్లకు పైగా ప్రయాణించారు. అనంతరం వాహనం దిగి దాదాపు రెండు కిలోమీటర్ల మేర కాలినడకన అడవి లోపలికి వెళ్లారు. దారి పొడవునా ప్రతి చెట్టును, మొక్కను ఆసక్తిగా గమనిస్తూ అటవీ శాఖ అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా ఎర్రచందనం, అంకుడు, తెల్లమద్ది, వెదురుతో పాటు కేవలం శేషాచలం అడవుల్లో మాత్రమే కనిపించే అరుదైన వృక్ష జాతుల గురించి ఆరా తీశారు. అనంతరం నేపిరయర్ రిజర్వ్ ఫారెస్ట్ వద్ద ఉన్న వాచ్ టవర్ ఎక్కి మొత్తం అటవీ ప్రాంతాన్ని వీక్షించారు. వెలిగొండ, శేషాచలం అటవీ సరిహద్దులు, స్వర్ణముఖి నది ఉద్భవించే ప్రాంతం వంటి భౌగోళిక అంశాలపై అధికారులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. పర్యటనలో భాగంగా గుంటి మడుగు వాగు వద్ద కాసేపు కూర్చుని, అక్కడి ప్రశాంత వాతావరణాన్ని, పరిసరాలను తిలకించారు. వాగుకు ఇరువైపులా ఉన్న చెట్ల రకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అటవీ ప్రాంతంలో ప్రధాన సమస్యగా ఉన్న ఎర్రచందనం స్మగ్లింగ్‌పై మంత్రి దృష్టి సారించారు. స్మగ్లింగ్‌ను అరికట్టడానికి చేపడుతున్న చర్యలు, టాస్క్‌ఫోర్స్ పనితీరు, అటవీ సిబ్బంది నిర్వహిస్తున్న కూంబింగ్ ఆపరేషన్ల గురించి అధికారులతో సమీక్షించారు. సిబ్బంది ఎదుర్కొంటున్న సవాళ్లను అడిగి తెలుసుకుని, వారికి పలు సూచనలు చేశారు. మామండూరు అటవీ ప్రాంతాన్ని సందర్శించిన సందర్భంగా అక్కడ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఇక, తిరుపతి జిల్లా మంగళంలో అటవీ శాఖకు చెందిన ఎర్రచందనం గొడౌన్ ను కూడా పరిశీలించారు. 8 గోడౌన్లలో ఉన్న ఎర్రచందనం లాట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ, బి. సీ, నాన్ గ్రేడ్ ల వారీగా దుంగల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి గోడౌన్ లో రికార్డులు పరిశీలించారు. ప్రతి ఎర్ర చందనం దుంగకి ప్రత్యేక బార్ కోడింగ్, లైవ్ ట్రాకింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని, పట్టుబడిన దగ్గర నుంచి అమ్ముడుపోయే వరకు ఒక్క దుంగ కూడా మిస్ అవకూడదని అటవీశాఖ అధికారులను ఆదేశించారు.



## ప్రజల దృష్టి మరల్చేందుకే నాపై రేవంత్‌రెడ్డి ఆరోపణలు: కిషన్‌రెడ్డి

నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. గతంలో ఎన్నికల సమయంలోనూ రేవంత్ రెడ్డి ఇలాంటి తప్పుడు ప్రచారాలే చేశారు. నాపై ఎన్ని వ్యక్తిగత విమర్శలు చేసినా భయపడేది లేదు. తెలంగాణ అభివృద్ధి విషయంలో నాకు రేవంత్ సర్టిఫికెట్ అస్సలు అవసరం లేదు. ఈ రాష్ట్రానికి బీజేపీ ఏం చేసిందో ప్రజలకు స్పష్టంగా తెలుసు" అని కిషన్ రెడ్డి అన్నారు. తమది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మాదిరిగా అవినీతి, కుటుంబ పార్టీ కాదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం మాత్రమే బీజేపీకి తెలుసని, తమ పాలనపై ఇప్పటివరకు ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని గుర్తుచేశారు. ఫేక్ వీడియోలతో తమ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు."కాంగ్రెస్ హైకమాండ్‌కు భయపడి రేవంత్ రెడ్డి.. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవడం లేదు. తెలంగాణ అభివృద్ధిపై నేను చేసిన పనుల గురించి వివరణ వినే ధైర్యం కేసీఆర్‌కు, రేవంత్ రెడ్డికి ఉందా?" అని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైన 'ఫెయిల్యూర్ ప్రభుత్వం' అని ఆయన దుయ్యబట్టారు.

## ఫేక్ ప్రచారం పట్ల అప్రమత్తంగా ఉండాలి: సీఎం చంద్రబాబు

ప్రజల నుంచి అనూహ్య స్పందన రావడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కొందరు ఎమ్మెల్యేలు పార్టీ సీనియర్లను పక్కనపెట్టి, వైసీపీ నుంచి కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని చంద్రబాబు హెచ్చరించారు. ఇది సరైన పద్ధతి కాదని, పార్టీ కోసం మొదటి నుంచి పనిచేస్తున్న వారిని కలుపుకొనిపోవాలని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరి పనితీరుపై తన వద్ద పూర్తి సమాచారం ఉందని, ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నానని తెలిపారు. 'పేదల సేవలో' కార్యక్రమంతో పాటు పింఛన్ల పంపిణీ, సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత వంటి సంక్షేమ కార్యక్రమాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. కూటమి పార్టీలతో సమన్వయం చేసుకుని పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పోస్టులు, ట్రస్ట్ బోర్డు కమిటీలను వెంటనే భర్తీ చేయాలని ఆదేశించారు.


## జూబ్లీహిల్స్‌లో పక్క నియోజకవర్గాల ఓటర్లను చేర్చారు: మహేశ్ కుమార్ గౌడ్

తొలగించిందని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఆధారాలతో సహా ఈసీని ప్రశ్నించారని, కానీ ఎలాంటి సమాధానం రాలేదని విమర్శించారు. ఓట్ల అవకతవకలకు వ్యతిరేకంగా సంతకాలు సేకరిస్తున్నామని, ఇప్పటి వరకు దేశంలో 5 కోట్ల సంతకాల సేకరణ జరిగిందని అన్నారు. మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో జనాభిప్రాయం ప్రకారం ఫలితాలు రాలేదని మీనాక్షి నటరాజన్ అన్నారు. స్వతంత్ర దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని అన్నారు. ఓట్ల చోరీపై ఇటీవల రాహుల్ గాంధీ మీడియాకు వివరాలు వెల్లడించారని, కొన్ని ప్రాంతాల్లో ఒకే చిరునామాతో ఎక్కువ ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. హర్యానాలో 8 సీట్లలో 400 ఓట్ల వ్యత్యాసంతో కాంగ్రెస్ ఓడిపోయిందని గుర్తు చేశారు.

## కాంగ్రెస్‌ను ఓడిస్తేనే హామీలన్నీ అమలు

ఆగం చేస్తే గల్లాపట్టి గుంజికొడతాం అంటున్న బీఆర్ఎస్‌కా మీ ఓటు' అని ప్రశ్నించారు. సర్వేల్లో ఓటమి అని తేలగానే అజహరుద్దీన్‌కు మంత్రి పదవి, సినీ కార్మికులకు వరాలు కురిపించడమే కాక ముఖ్యమంత్రితో సహ మంత్రులందరూ గల్లీగల్లీ తిరుగుతున్నారని, ఈ ఎన్నికల్లో వారిని ఓడిస్తేనే మీకిచ్చిన హామీలన్నీ అమలవుతాయని అన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలోనే సంక్షేమం, అభివృద్ధి జరిగాయన్నారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే తులం బంగారం ఇవ్వకపోగా మెడలో పుస్తెలు లాక్కుంటారని కేసీఆర్ అప్పుడే చెప్పారన్నారు. పార్టీ అభ్యర్థి మాగుంట సునీత మీద కుట్రలు చేస్తున్నారని, ఆమెకు అండగా నిలబడాలన్నారు. ప్రజలను బెదిరిస్తూ నకరాలు చేస్తున్న గూండాల పేర్లు రాసిపెట్టుకుంటామన్నారు. 500 రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, ఇప్పుడు ఎగిరెగిరి పడుతున్న వారి తోకలు కత్తిరిస్తామన్నారు. ఈ రెండు మూడు రోజుల్లో తోకలాడించే పోలీసులపైనా చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్ షోలో పార్టీ నేతలు పల్లా రాజేశ్వరరెడ్డి, విష్ణు పాల్గొనగా, పెద్దసంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

## జీ-20 సదస్సును బహిష్కరిస్తున్నాం: ట్రంప్



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది దక్షిణాఫ్రికాలో జరగనున్న జీ–20 సదస్సును అమెరికా బాయ్‌కాట్ చేస్తున్నట్టు ట్రంప్ తాజాగా ఓ ప్రకటనలో తెలిపారు. ఇదే సమయంలో జీ–20 గ్రూప్ నుంచి దక్షిణాఫ్రికాను తొలగించాలని డిమాండ్ చేశారు. అయితే, ఇందుకు గల కారణాలను ట్రంప్ వెల్లడించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా..'జీ–20 సదస్సు దక్షిణాఫ్రికాలో జరగడం పూర్తిగా అవమానకరం. ఆ దేశంలో మైనార్టీలు అయిన తెల్లజాతి రైతులపై హింస, ఆస్తుల స్వాధీనం, హత్యలు జరుగుతున్నాయి. అక్కడ జరుగుతున్న దారుణాలు ప్రపంచానికి తెలియాలి. అందుకే అమెరికా జీ–20 సదస్సుల్లో అమెరికా పాల్గొనడం లేదు. జీ–20 దేశాల అధినేతల సదస్సుకు అమెరికా నుంచి ఎవరూ హాజరు కావడం లేదు. ఈ సదస్సును బహిష్కరిస్తున్నాం' అని చెప్పుకొచ్చారు. అయితే, ఇటీవల మియామిలో చేసిన ప్రసంగంలో దక్షిణాఫ్రికాను జీ–20 గ్రూప్ నుంచి తొలగించాలని డిమాండ్ చేసిన ట్రంప్, తాజాగా అక్కడ జరిగే సదస్సును బహిష్కరించాలని నిర్ణయించారు. కాగా, తెల్లజాతి ఆఫ్రికన్ రైతులు దక్షిణాఫ్రికాలో దాడులకు గురవుతున్నారని, అక్కడి సర్కారు వారిని రక్షించడంలో విఫలమైందంటూ ఆరోపించారు. ఈ క్రమంలో దక్షిణాఫ్రికాకు చెందిన తెల్లజాతీయుల కోసం ట్రంప్ ప్రభుత్వం చర్యలు కూడా చేపట్టింది. వలసదారులకు ఆశ్రయం ఇస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది. అధ్యక్షుడు ట్రంప్ ఆరోపణలను దక్షిణాఫ్రికా ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. తమ దేశంలో తెల్లజాతి ప్రజలు ఇప్పటికీ నల్లజాతి ప్రజల కంటే ఎక్కువ స్థాయి జీవన ప్రమాణాలతో జీవిస్తున్నారని స్పష్టం చేసింది. తెల్లజాతి రైతులపై వివక్ష, హింస జరుగుతున్నట్టు అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు తప్పుడు సమాచారం అందినట్లు తెలిపింది. ఇక, జీ–20 సదస్సు ఈ ఏడాది నవంబర్ 22–23 తేదీల్లో దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో జరగనుంది. ఈ సదస్సు ఆఫ్రికా ఖండంలో జరగడం ఇదే మొదటిసారి. వాస్తవానికి ట్రంప్ ఇప్పటికే తాను జీ–20 సదస్సుకు హాజరు కావట్లేదని ఇప్పటికే ప్రకటించారు. ఈ క్రమంలో ఆయన స్థానంలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ హాజరవుతారని అందరూ అనుకున్నారు. కానీ, ఇప్పుడు వాన్స్ కూడా తన ప్రయాణాన్ని రద్దు చేసినట్టు అధికార వర్గాలు వెల్లడించాయి. ఇదిలా ఉండగా, ఈ ఏడాది ప్రారంభంలో జీ–20 విదేశాంగ మంత్రుల సమావేశం జరిగింది. ఆ సమావేశాన్ని కూడా అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో బహిష్కరించారు.

# ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రి గంగుల, ఎమ్మెల్యే పాడి తదితర ప్రముఖులతో కలిసి కృష్ణానగర్‌లో ఎన్నికల ప్రచారం

ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిపట్టడమే కాక తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు 10 ఏండ్లు సుపరిపాలన అందించి అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేశారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కృష్ణానగర్ లో ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిలతో శనివారం రాత్రి స్థానికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,కేసీఆర్ హయాంలో శాంతిభద్రతలు సజావుగా ఉండడం,ఐటీ, మునిసిపల్ మంత్రి కేటీఆర్ కృషితో పెట్టుబడులు పెద్ద ఎత్తున రావడంతో హైదరాబాద్ విశ్వనగరంగా మారిందన్నారు. బీఆర్ఎస్ పాలనకు పూర్తి భిన్నమైన పరిస్థితులు రాష్ట్రంలో ఇప్పుడు నెలకొని ఉన్నాయని, అభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ, కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్ట్,రైతుబంధు తదితర పథకాలతో తెలంగాణ సస్యశ్యామలంగా మారిందని వివరించారు. కాంగ్రెస్ నాయకులు ఓటమి భయంతో బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా రవిచంద్ర, కమలాకర్, కౌశిక్ రెడ్డిలు విజ్ఞప్తి చేశారు.



### కృష్ణానగర్‌లో బీఆర్ఎస్ త్రిముఖ ప్రచారం

జూబ్లీహిల్స్ నియోజకవర్గం కృష్ణానగర్‌లో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. స్థానికులతో సమావేశమైన ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో దశాబ్దం పాటు తెలంగాణలో సుపరిపాలన, శాంతిభద్రతలు, భారీ ఐటీ పెట్టుబడులు సాధ్యమయ్యాయని, అదే ధోరణి ఇప్పుడు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

గంగుల కమలాకర్ మాట్లాడుతూ కాళేశ్వరం, రైతుబంధు వంటి పథకాలతో తెలంగాణ సస్యశ్యామలంగా మారిందని, కాంగ్రెస్ బెదిరింపుల రాజకీయాలు ప్రజలు తిరస్కరిస్తారని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు మాగంటి సునీత (కారు గుర్తు) కు భారీ మెజార్టీతో గెలుపు అందించాలని ప్రజలను పిలుపునిచ్చారు.

### కృష్ణానగర్‌లో బీఆర్ఎస్ దూకుడు ప్రచారం

జూబ్లీహిల్స్ నియోజకవర్గం కృష్ణానగర్‌లో శనివారం రాత్రి బీఆర్ఎస్ నేతలు శక్తివంతమైన ప్రచారాన్ని నిర్వహించారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కలిసి ప్రాంతంలో ఇంటింటికీ తిరిగి ప్రజలతో మమేకమయ్యారు. స్థానిక కాలనీల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో చేరడంతో ప్రచారానికి ప్రత్యేక ఉత్సాహం నెలకొంది. యువత, మహిళలు, వృద్ధులు బీఆర్ఎస్ నాయకులను చుట్టుముట్టి తమ సమస్యలను వివరించారు.

ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ.. కేసీఆర్ తెచ్చిన ప్రత్యేక రాష్ట్రం, దశాబ్దకాలపు సుపరిపాలన వల్ల తెలంగాణ దేశంలో అభివృద్ధి రాష్ట్రంగా నిలిచిందని గుర్తు చేశారు. కేటీఆర్ కృషితో హైదరాబాదులో ఐటీ పెట్టుబడులు రికార్డు స్థాయి చేరుకుని నగరం విశ్వనగరంగా ఎదిగిందని వివరించారు. గత ఏడాది కాలంలో అభివృద్ధి పూర్తిగా మందగించిందని, పెట్టుబడుల వాతావరణం దెబ్బతిన్నదని విమర్శించారు.

మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్ట్ వల్ల ఉత్తర తెలంగాణలో పచ్చదనం పెరిగిందని, రైతుబంధు-రైతుబీమా పథకాలు లక్షలాది రైతుల జీవితం మార్చేశాయని చెప్పారు. "ఓటమి భయంతోనే కాంగ్రెస్ నేతలు బెదిరింపులకు పాల్పడుతున్నారు" అని కామెంట్ చేశారు.

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల అంచనాలను తీర్చడంలో విఫలమైందని, స్థానిక సమస్యలు పెరిగాయని, బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజల్లో స్పష్టమైన అభిప్రాయం కనిపిస్తున్నదని చెప్పారు.

నాయకులు ముగ్గురు కలిసి జూబ్లీహిల్స్ నియోజకవర్గ



బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత (కారు గుర్తు) కు భారీ మెజార్టీ ఇవ్వాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.

### ఎంపీ వద్దిరాజు ద్విచక్ర వాహనంపై తిరుగుతూ ఎన్నికల ప్రచారం

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో శనివారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై గల్లీగల్లీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ రవిచంద్ర తాను ఇంఛార్జీగా వ్యవహరిస్తున్న యూసఫ్ గూడ డివిజన్ లక్ష్మీనరసింహా నగర్,యూసఫ్ గూడ బస్తీ,ప్రగతినగర్, కృష్ణానగర్ తదితర చోట్ల బీఆర్ఎస్ నాయకులతో కలిసి ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ","వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","బీఆర్ఎస్ కారు గుర్తుకే మన ఓటు","గెలిపిద్దాం గెలిపిద్దాం బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు ఓటేసి గెలిపిద్దాం"అంటూ నినాదాలిస్తూ ముందుకు సాగారు.

### ఎంపీ వద్దిరాజు ద్విచక్ర వాహనంపై మెగా ప్రచారం

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నికల వేడి పెరుగుతున్న సమయంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉప నేత, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర శనివారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రాంతీయ ప్రజలను ప్రత్యక్షంగా కలవడానికి, గల్లీగల్లీ చుట్టేందుకు ఆయన బీజేపీ, కాంగ్రెస్ శైలికి భిన్నంగా గ్రౌండ్-క్యాంపెయినింగ్ మోడ్‌ను ఎంచుకున్నారు.

వద్దిరాజు రవిచంద్ర తాను ఇంచార్జ్‌గా వ్యవహరిస్తున్న యూసఫ్‌గూడ డివిజన్‌లోని లక్ష్మీ నరసింహా నగర్, యూసఫ్‌గూడ బస్తీ, ప్రగతి నగర్, కృష్ణా నగర్ వంటి ప్రాంతాల్లో బీఆర్ఎస్ స్థానిక నాయకులు, యువత, మహిళా కార్యకర్తలతో కలిసి పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాలపై ప్రచారం చేపట్టారు. వీధులంతా గులాబీ జెండాలతో సందడి చందంగా మారాయి.

ప్రచార యాత్రలో పాల్గొన్న కార్యకర్తలు, యువత బుగ్గలూరా నినాదాలతో సందడి చేశారు

"జై తెలంగాణ – జై జై తెలంగాణ"
"వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం"
"జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్"
"కారు గుర్తుకే మన ఓటు"
"మాగంటి సునీతను ఘన విజయం దిశగా తీసుకెల్దాం"

ప్రజలు కూడా ఇళ్ల ముందుకి వచ్చి స్వాగతం పలకడం, సెల్ఫీలు తీసుకోవడం, తమ సమస్యలు వివరించడం వంటి దృశ్యాలు కనిపించాయి. గల్లీప్రతి త్రిప్పిన ప్రచారం కారణంగా మొత్తం ప్రాంతం ఎన్నికల శోభతో కదలింది.

ప్రచారం ముగింపులో నాయకులు మాగంటి సునీత (కారు గుర్తు) ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## స్వీపర్ కూతురు చుక్క లతకు ఓయూ నుంచి డాక్టరేట్



సికింద్రాబాద్ (వాయిస్ టుడే): ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ విభాగం నుంచి ప్రొఫెసర్ సునంద పాండే పర్యవేక్షణలో " రీసెర్చ్ స్కాలర్స్ ఆస్పిరేషన్స్, జాబ్ అపోర్చునిటీస్ అండ్ ఎడ్యుకేషనల్ వేస్టేజీ- ఏ కంపరేటివ్ స్టడీ ఆఫ్ సెలెక్టెడ్ యూనివర్సిటీస్ ఇన్ ఇండియా" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకు గాను చుక్క లతకు ఓయూ పరీక్షల విభాగం డాక్టరేటును ప్రకటించింది. కరీంనగర్ ఉస్మాన్ పుర చెందిన చుక్క నరసయ్య పోచమ్మ , దంపతుల కూతురు లత. తల్లి గర్భంలో ఉండగానే లత తండ్రి నరసయ్య మరణించగా.. తల్లి పోచమ్మ స్వీపర్ గా పనిచేస్తూ లతను చదివించింది. తన తల్లి ఆశయం తో పాటు తన ఆకాంక్షల మేరకు చుక్క లత చిన్ననాటి నుంచి ఇష్టంతో కష్టపడి చదువుతూ నాలుగు పీజీ కోర్సులతోపాటు ఒక బిఈడి కోర్సును పూర్తి చేసి ఓయూ సోషియాలజీ విభాగం నుంచి పీహెచ్డీ కోర్సును కూడా పూర్తిచేసి డాక్టరేట్ ను సాధించింది. పీహెచ్డీ కోర్స్ చేస్తున్న క్రమంలోనే తన తల్లి క్యాన్సర్ బారిన పడి మరణించింది. అయినప్పటికీ అధైర్య పడకుండా మొక్కవోని దీక్షతో పరిశోధన పూర్తిచేసి చుక్క లత డాక్టరేట్ ను పొందింది. తన పరిశోధనకు సహకరించిన ఓయూ సోషియాలజీ విభాగం అధ్యాపకులు, ఇతర మిత్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తన డాక్టరేట్ ను తల్లిదండ్రులైన చుక్క నరసయ్య పోచమ్మలకు అంకితం ఇస్తున్నట్లు డాక్టర్ లత తెలిపారు.



## వైభవంగా శ్రీ వెంకటేశ్వర పద్మావతి అమ్మవారి కళ్యాణ మహోత్సవం

శేరిలింగంపల్లి, నవంబర్ 8 (వాయిస్ టుడే): శ్రీ వెంకటేశ్వర పద్మావతి అమ్మవార్ల కళ్యాణమహోత్సవం శనివారం వైభవంగా ముగిసింది. చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీదేవి థియేటర్ రోడ్డు లోని సాయి రాఘవ అపార్ట్మెంట్స్ లో జరిగిన శ్రీ వెంకటేశ్వర పద్మావతి అమ్మవార్ల కళ్యాణమహోత్సవం కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, రఘునాథ్ రెడ్డి , నరేందర్ బల్లా మరియు అపార్ట్మెంట్ వాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## పేదల అక్షయపాత్రగా మారుతున్న హెూప్ ఫౌండేషన్ అన్నదాన కార్యక్రమం

### నాలుగో సంవత్సరంలోకి అడుగుపెట్టిన అన్నదాన కార్య సూచిక

శేరిలింగంపల్లి, నవంబర్ 8 (వాయిస్ టుడే): మూడు సంవత్సరాల క్రితం ప్రారంభించిన హెూప్ ఫౌండేషన్ అన్నదాన కార్యక్రమం గత శనివారంతో నాలుగో సంవత్సరంలోకి ప్రవేశించినట్లు హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయకుమార్ తెలిపారు. హెూప్ ఫౌండేషన్ ఆద్వర్యంలో చేపడుతున్న అన్నదాన ( భోజన ) కార్యక్రమం గత శనీవారం తో 157 వారంకు చేరుకుందన్నారు. నిన్నటి కార్యక్రమంలో సూమారు 2200 మంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. భోజనం చేయడానికి వచ్చే వారి కోసం హెూప్ ఫౌండేషన్ సభ్యులు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన సౌకర్యాలు ఏక్పాట్లు చేశారు. నామమాత్రంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించకుండా నాణ్యతతో కూడిన రుచికరమైన అన్ని రకాల వంటకాలు ఏర్పాటు చేస్తున్నందుకు హెూప్ ఫౌండేషన్ కు అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెూ ఫౌండేషన్ సభ్యులు, పలువురు సంఘ సేవకులు పాల్గొన్నారు.



## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు - ఆకట్టుకున్న సైకత శిల్పం

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జూపల్లి కృష్ణారావు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకురాలు విజయారెడ్డి ఆద్వర్యంలో పీవీ మార్గ్ లోని ఎన్టీయార్ గార్డెన్ వద్ద జరిపిన సంబరాల్లో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కేక కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత సుభిక్షంగా పాలన అందించేందుకు, రాబోయే కాలంలో కూడా ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్నిఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు రేవంత్ రెడ్డికి మరింత శక్తిని ఇవ్వాలని ప్రార్థించారు. ప్రముఖ సైకత శిల్పి వరప్రసాద్.. హుస్సేన్ సాగర్ తీరాన రేవంత్ రెడ్డి సైకత శిల్పాన్ని రూపొందించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ ను మంత్రి జూపల్లి అభినందించారు.



## మాణిక్యేశ్వరి నగర్‌లో ఘనంగా రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

సికింద్రాబాద్ ( వాయిస్ టుడే):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కంటెస్టెడ్ ఎమ్మెల్ నియోజక వర్గ ఇంచార్జి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అదం సంతోష్ కుమార్ మణికేశ్వర్ నగర్ లో కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి మార్గంలో ముందుకు సాగుతుందని తెలిపారు. పార్టీ బలోపేతం, ప్రజా సంక్షేమం దిశగా ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలోతార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల శ్రీనివాస్, బ్రహ్మాజీ లింగయ్య, జి వెంకటేష్, వరికుప్పల రవి, ఎస్ అశోక్, పి కుమార్, కె నరసింహ తదితరులు పాల్గొన్నారు.




## హైదరాబాద్‌లో రెండవ 'బెటర్ బర్తింగ్ ఎక్స్‌పీరియన్స్ కాన్ఫరెన్స్'ను నిర్వహిస్తున్న ఫెర్నాండెజ్ హాస్పిటల్

– దేశంలో సహజ ప్రసవాలు, గౌరవప్రదమైన ప్రసూతి సంరక్షణను ప్రోత్సహించడానికి ప్రపంచ నిపుణులతో సమావేశమవుతున్న కాన్ఫరెన్స్.

ప్రసూతి, నవజాత శిశువుల ఆరోగ్య సంరక్షణలో అగ్రగామిగా ఉన్న ఫెర్నాండెజ్ హాస్పిటల్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు హైదరాబాద్‌లోని ది పార్క్‌లో 'బెటర్ బర్తింగ్ ఎక్స్‌పీరియన్స్ (%దీదీజు%) కాన్ఫరెన్స్' రెండవ ఎడిషన్‌ను ప్రారంభించింది. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం భారత్ తో పాటు విదేశాల నుండి వైద్యులు, మంత్రసానులు (మిడ్వైవ్స్), నర్సులు, ప్రజారోగ్య నిపుణులను కలిసి ప్రసవాలను సురక్షితంగా, మరింత సహజంగా, మరింత గౌరవప్రదంగా చేయడానికి వినూత్న మార్గాలను అన్వేషించడానికి నిర్వహిస్తుంది.



## మూలం సంతకు విశేష స్పందన

నాచారం (వాయిస్ టుడే): సీఎస్ఆర్ మెమోరియల్ ఫౌండేషన్, గ్రామభారతి సంయుక్త ఆధ్వర్యంలో తార్నాకలోని మర్రి కృష్ణా హాల్లో శనివారం 17వ మూలం సంతను నిర్వహించారు. అంతకంటే ముందుగా గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి మర్రి రవీందర్రెడ్డి, సుదర్శన్రెడ్డి, వసంతారెడ్డి, గ్రామభారతి ప్రతినిధి ఊట్కూరి లింగం తదితరులు హాజరై మూలం సంతను ప్రారంభించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి రైతులు, చేతి వృత్తుల వారు 500 రకాలైన గో ఆధారిత వ్యవసాయ ఉత్పత్తులతో దాదాపు 100కి పైగా స్టాల్స్ను ఏర్పాటు చేశారు. ప్రకృతి ప్రేమికులు, రైతు వినియోగదారులు అధిక సంఖ్యలో మూలం సంతను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా ట్రస్ట్ మూర్తి, ఏవి రావు, మురళీధర్, ప్రభాకర్రెడ్డి, ఆకుతోట రామారావు, కరుణాకర్, శివకుమార్, సీఎస్ఆర్ ఫౌండేషన్ మర్రి కృష్ణ, మూలం సంత కోఆర్డినేటర్ బొమ్మకంటి మల్లేషం, ఫౌండేషన్ సభ్యులు జ్యోతి, హేమ,శేఖర్ తదితరులున్నారు.



## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

శేరిలింగంపల్లి, నవంబర్ 8 (వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. చందానగర్ డివిజన్ పరిధిలోని గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వేడుకలకు టీపీసీసీ జనరల్ సెక్రెటరీ జగదీశ్వర్ గౌడ్, ఎంబీసీ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ జరిపేటి జైపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసేవలో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజల ఆశీర్వాదాలతో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ,ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్న రేవంతన్న ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రతి అడుగు ముందుకు సాగాలని కోరారు.

ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు,పెద్దలు,కంటెస్టెడ్ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ ఇన్చార్జులు,మైనారిటీ సోదరులు,లేబర్ సెల్ నాయకులు,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు,యువ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,సేవాదళ్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

శేరిలింగంపల్లి, నవంబర్ 8 (వాయిస్ టుడే): నిరుపేదల ఆరోగ్యానికి భరోసాగా సిఎం సహాయనిది అండగా నిలుస్తుందని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ డివిజన్ల నుండి వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్న 30 మంది లబ్ధిదారులకి 11,73,000 రూపాయల చెక్కులను ఆయన అందజేశారు. పంపిణీ కార్యక్రమంలో కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస రావు, ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసీ చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందలేని నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని పీఏసీ చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు. చెక్కులు అందుతున్న లబ్ధిదారులు నిధులు మంజూరు అయ్యే దిశగా కృషిచేసిన పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్,సైదేశ్వర్, కావూరి అనిల్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, ప్రవీణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్... కారణంగా ఆర్థిక ఇబ్బందులు తాళలేక కానిస్టేబుల్ ఉరి వేసుకుని ఆత్మహత్య



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిస కావడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని ఒక పోలీసు కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది.ఉప్పల్ పోలీస్ అడ్మిన్ ఎస్సై మాధవ్ రెడ్డి చెప్పిన వివరాలు ప్రకారం, మరణించిన కానిస్టేబుల్ శ్రీకాంత్ (42) ఉప్పల్‌లోని మల్లికార్జున నగర్‌లో నివసిస్తున్నాడు. ఫిల్మ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్నాడు. శ్రీకాంత్ 2009 బ్యాచ్ పోలీసు నియామకాలకు చెందినవాడు. అక్టోబర్ 23 నుండి అతను విధులకు హాజరు కాలేదని, ఆదే రోజు ఉదయం ఫిల్మ్ నగర్ పోలీస్ స్టేషన్ నుండి విధులకు హాజరుకావాలని నోటీసు పంపించారు.డయల్ 100 ద్వారా సమాచారం అందుకున్న ఉప్పల్ పోలీసులు మల్లికార్జున నగర్‌లోని అతని నివాసానికి చేరుకుని, శ్రీకాంత్ ఉరి వేసుకుని మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. అతని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. శ్రీకాంత్ ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిసైన తర్వాత అప్పుల ఊబిలో కూరుకుపోయాడని, దీని వల్ల తీవ్ర మానసిక క్షోభ, ఆర్థిక ఇబ్బందులకు గురై చివరికి ఆత్మహత్య చేసుకున్నాడని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఉప్పల్ పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు చేసుకుని కేసు నమోదు చేశారు.

## శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దర్శించుకున్న యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతరావు



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్ చెరు నియోజకవర్గ ఇస్నాపూర్ మున్సిపాలిటీ రుద్రారం శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో కార్తికమాస సంకష్టహర చతుర్దశి పురస్కరించుకుని ఉదయం మహా విశేషాలు పంచామృత అభిషేకము సింధూర వర్ణంతో వివిధ రకాల పుష్ప అలంకరణతో ప్రత్యేక దర్శనం ఇస్తున్న సిద్ధి గణపతి కార్తీక మాస సంకష్టహర చతుర్దశి సిద్ది గణపతి ప్రత్యేకమైన రోజు సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని సిద్ది గణపతిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతరావు విచ్చేసి సిద్ది గణపతిని శివయ్యను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు అనంతరం కార్తీక మాస దీపారాధన చేశారు నిత్య అన్నదానంలో కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు సంఖ్యలో భక్తులు. ఈ కార్యక్రమంలో పాలకమండలి కమిటీ సభ్యులు ఆలయ సిబ్బంది అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# ఇండియన్ లెజెండరీ లీడర్ జార్జిరెడ్డి స్ఫూర్తితో సమానత్వ సమాజ స్థాపన కోసం పోరాడుదాం..

## జార్జిరెడ్డి PDSU పిలుపు

సికింద్రాబాద్ (వాయిస్ టుడే): జార్జిరెడ్డి PDSU ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జార్జిరెడ్డి PDSU ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో జార్జిరెడ్డి PDSU జండాను రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ .ఎస్.నాగేశ్వర రావు ఎగురవేశారుఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ కొండా.నాగేశ్వర రావు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ అరుణ తార జార్జిరెడ్డి ఆశయాల సాధనకు

జార్జిరెడ్డి PDSU నిజాయితీగా పోరాడుతుందని అన్నారు.

జార్జిరెడ్డి PDSU రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.సుమంత్ అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ సంతాప తీర్మానం ప్రకటించారు. రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతి జండా ఆవిష్కరణ కార్యక్రమ స్వాగతోపన్యాసం చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.సుమంత్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతి లు మాట్లాడారు. జార్జిరెడ్డి PDSU జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆత్మీయ అతిధులుగా:

సామాజిక తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ (STSA) రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ళ.అజయ్, స్పోర్ట్స్ స్టూడెంట్స్ ఫెడరేషన్ (SSF) రాష్ట్ర అధ్యక్షులు చాగంటి రాజేష్, బి.సి. స్టూడెంట్ ఫెడరేషన్ (BCSF) రాష్ట్ర అధ్యక్షులు కమ్మనబోయిన సైదులు, ఓయు జాక్ నేతలు కొత్తపల్లి తిరుపతి, భీమా నాయక్, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (SSF) రాష్ట్ర అధ్యక్షుడు వేదాంత్ మౌర్య, స్వెరో స్టూడెంట్ యూనియన్ (SSU) స్టేట్ ప్రెసిడెంట్ నవీన్, SFI ఓయూ కార్యదర్శి అజయ్, BRSV రాష్ట్ర నాయకులు వినోద్, జాతీయ విద్యార్థి సమాఖ్య (JVS) రాష్ట్ర కార్యదర్శి చీరాల వంశీ,తెలంగాణ స్టూడెంట్ పరిషత్ (TSP) రాష్ట్ర నాయకులు నూకల మధు, జనసేన విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు వినోద్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి PDSU గ్రేటర్ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అంజి, జిల్లా కోశాధికారి ధనుష్, జిల్లా నాయకులు నవ్య సరస్వతి,మమత, ఓయూ నాయకులు సంతోష్, రంజిత్, తిరుపతి, కార్తీక్, మధు, హరీష్,శ్రీకాంత్,భగత్, పవన్, నజీర్,వినీల్,ఎం.కార్తీక్, వెంకటేష్, శ్రీను, శశాంక్,శ్రవణ్, వీరబాబు, దిలీప్,వినీత్,ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## జనహితమే మీ అభిమతం..

**తెలంగాణ పునర్నిర్మాణంలో మీ పాత్ర గొప్పది..**

**అన్ని వర్గాలకు అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా ప్రజా పాలన..**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నీలం మధు ముదిరాజ్..**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పదేండ్లు నిర్లక్ష్యం చేయబడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తూ జనహితమే అభిమతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ జుబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛమిచ్చి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో రేవంత్ రెడ్డి గారి కృషి మరువలేనిదన్నారు. అనునిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సంక్షేమం అభివృద్ధి కొరకు ప్రజా పాలన కొనసాగిస్తూన్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు.

గత పాలకులచే నిర్లక్ష్యం చేయబడ్డ రంగాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్నాడని కొనియాడారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన ఒక్కొక్క హామీని నెరవేర్చి తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమంతో పాటు అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నాడని తెలిపారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి, అభివృద్ధికి పర్యాయ పదంగా పాలన కొనసాగిస్తున్న రేవంత్ సర్కారుకు ప్రజల్లో విశేషమైన ఆదరణ లభిస్తుందన్నారు. ముఖ్యంగా బడుగులకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో స్థానిక ఎన్నికల్లో బీసీ లకు 42% రిజర్వేషన్లు ప్రకటించారని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అగ్రవర్ణాలకు టికెట్ కేటాయిస్తే రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ బీసీ బిడ్డ కు టిక్కెటివ్వడంలో అణగారిన వర్గాల పట్ల రేవంత్ చూపిస్తున్న శ్రద్ధను అర్థంచేసుకోవచ్చని వివరించారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మరిన్ని సంక్షేమ పథకాలు అందుబాటులోకి వచ్చి తెలంగాణ భారతదేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## కార్తీక మాసం సందర్భంగా సామాజిక కార్యకర్త పుప్పాల అజయ్ కుమార్ భక్తుల సౌకర్యార్థం రూ. లక్షల విరాళం



కూకట్ పల్లి, నవంబర్ 8(వాయిస్ టుడే): హైదరాబాద్ నగరం పాతబస్తీ చత్రినాక వాస్తవ్యులు సామాజిక కార్యకర్త పుప్పాల అజయ్ కుమార్ కార్తీక మాసం పురస్కరించుకుని అమరారామం, సోమారామం, క్షీరారామం, ద్రాక్షారామం, కుమారారామం, పంచారామ క్షేత్రాల్లో ఒక్కో ఆలయంలో ఒక లక్ష చొప్పున అన్నప్రసాదం కోసం రూ. 5 లక్షలు అందించారు. ఈ కార్యక్రమం లో రిటైర్డ్ ప్రిన్సిపాల్ పుప్పాల జ్యోతి రాణి, డా.గంటా యశ్వంత్ రావు, దత్త ప్రసున్న ఆలయ ఈ.ఓ అధికారులు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య స్కూల్, టోలిచౌకి బ్రాంచ్‌లో ఉచిత వైద్య శిబిరం

హైదరాబాద్, 8 నవంబర్ (వాయిస్ టుడే)ా శ్రీ చైతన్య స్కూల్ టోలిచౌకి క్యాంపస్‌లో "స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్" లో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్‌కు చెందిన బాల వైద్య నిపుణులు డా. షేక్ మజ్‌హర్ హుస్సైన్ గారు మరియు డా. వశిష్టిని రెడ్డి గైనకాలజిస్ట్ వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో ఏజి ఎం శివ రామకృష్ణ , ఆర్ ఐ అనిత , ప్రిన్సిపాల్ శ్రీమతి ఆల్మాస్ పాల్గొన్నారు.ఈ వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆరోగ్య అవగాహనతో పాటు టీకాల ప్రాధాన్యతపై కూడా చైతన్యం కలిగింది.

## హృదయాలను జ్ఞాపకాలతో నింపుకొనే ఆత్మీయ కలయిక, మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించే వేడుక

**– మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఐటీ, పరిశ్రమ & వాణిజ్యం మరియు శాసనసభ వ్యవహారాల శాఖ**



కూకట్‌పల్లి, నవంబర్ 8(వాయిస్ టుడే) కళ్యాణ్ నగర్ వెంచర్ 3 లో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వివేకానంద ఉద్యానవనం లో మల్లాడి విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన బ్రాహ్మణ కార్తీక వనసమారాధన మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఐటీ, పరిశ్రమ, వాణిజ్యం మరియు శాసనసభ వ్యవహారాల శాఖ, మాజీ కేంద్ర మంత్రి డా. సముద్రాల వేణుగోపాల చారి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ కార్తీక మాసంలో నిర్వహించే ఆత్మీయ భోజనాలతో అందరిలో ఐక్యత పెంపొందుదని, కార్తీక వనసమారాధనలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఆధాత్మిక చింతనతో పాటు ఆనందం, ఆరోగ్య సందేశం కార్తీక వనసమారాధనలు మనకు అందిస్తాయని అన్నారు. బ్రాహ్మణ కులస్తులు విద్య, రాజకీయ, ఆర్థిక వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో తులసి శ్రీనివాస్, ఎంవీఎస్. కైలాష్ నాథ్, ఎం.వి. రజిని, పి. వీణ, పి. జయసూర్య, పి. పార్వతి, కె. శంకరనారాయణ, కె. సుధాకర్, ఎం.శాంతి ప్రియా, ఎన్. రామకృష్ణ, ఎన్. లీలా, బ్రాహ్మణ సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎర్రగడ్డ డివిజన్‌లో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం జోరు



జూబ్లీహిల్స్ : జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం శనివారం వేగం పెంచింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు లిమిద్దెల జితేందర్‌లి నేతృత్వంలో నేతాజీ నగర్, ప్రేమ్ నగర్, సుల్తాన్ నగర్, ఏజీ కాలనీ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా డోర్–టు–డోర్ ప్రచారం చేపట్టారు. జితేందర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ చేరవేయడం తమ లక్ష్యమని తెలిపారు. ఎర్రగడ్డ డివిజన్‌లో గత ఏడాది కాలంలోనే లిరూ. 9.33 కోట్లతో మౌలిక సదుపాయాల పనులు, రోడ్లు–డ్రైనేజ్ విస్తరణలు పూర్తి చేయబడ్డాయని వివరించారు. అదనంగా, ప్రాంతంలోని అర్హులైన కుటుంబాలకు లిలి35,000 నూతన రేషన్ కార్డులులి జారీ చేయడం ద్వారా సంక్షేమాన్ని ప్రతి ఇంటికి చేర్చినట్లు తెలిపారు.



జితేందర్ మాట్లాడుతూ.. "ఎర్రగడ్డ ప్రాంత అభివృద్ధి చరిత్రలో మాజీ ఎమ్మెల్యే లిపి. జనార్ధన్ రెడ్డిలి కీలక పాత్ర పోషించారు. ఆయన కాలంలో పేదలకు ఇండ్లు, ఉద్యోగాలు, కాలనీ అభివృద్ధి భారీ స్థాయిలో జరిగినది. ఈ ప్రాంతానికి అభివృద్ధి, అవకాశం, మౌలిక సదుపాయాల అంటేనే కాంగ్రెస్ పేరు గుర్తుకొస్తుంది" అని వ్యాఖ్యానించారు.

హైదరాబాద్ మెట్రో రైల్, ఫ్లైఓవర్లు, ఐటీ–ఫార్మా హబ్ విస్తరణ, రోడ్ల విస్తరణ, పబ్లిక్ పార్కుల అభివృద్ధి, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వంటి కీలక ప్రాజెక్టులు All shaped under Congress vision అని ఆయన అన్నారు. ఎర్రగడ్డ డివిజన్ ప్రజలందరూ హస్తం గుర్తుకు ఓటు వేసి జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి లినవీన్ యాదవ్‌లి ను విజయం దిశగా నడిపించాలని జితేందర్ పిలుపునిచ్చారు. ప్రచారంలో పెద్ద ఎత్తున సేవాదళ్ నాయకులు, మహిళలు, యువత పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో అదే రోజు, సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి లిరేవంత్ రెడ్డిలి జన్మదిన వేడుకలు విశేషంగా నిర్వహించబడ్డాయి. సేవాదళ్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జితేందర్ మాట్లాడుతూ..

"ప్రజల పక్షాన నిలిచే ధైర్యవంతమైన నాయకత్వం తెలంగాణకు దొరికింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీర్ఘాయుష్మాన్ కావాలి, ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని కోరుతున్నాం" అని పేర్కొన్నారు. వేడుకల్లో సేవాదళ్ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని కొనియాడరు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. ( వాయిస్ టుడే ప్రతినిధి ):– తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.. ఇతర ఎమ్మెల్యేలతో కలిసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులో జరిగిన ఓ ప్రైవేట్ ఫంక్షన్ లో ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి ముఖ్యమంత్రి కి విషెస్ తెలిపారు.



## హన్మాపురం గ్రామంలో పి ఏ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో...( వాయిస్ టుడే ప్రతినిధి ):– యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలో పి ఏ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్రంలో ఇప్పటి వరకు ఎన్ని ధాన్యం కుప్పలు వచ్చాయని. ఎంత మేరకు ధాన్యం కొనుగోలు చేశారని అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలి అన్నారు. రైతులు టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### టిపిసిసి కో ఆర్డినేటర్ సంగీత శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలు



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 08: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లోని గాంధీ చౌక్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రజా పాలన రథసారథి అనుముల రేవంత్ రెడ్డి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్, మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జెడ్పీటీసీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీ, ముఖ్యమంత్రి ఇలా మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రిగా అయినారు. పేదల కష్టాల గురించి తెలిసి సన్న బియ్యం, ఉచిత కరెంటు, 500 సిలిండర్, రైతుల కోసం పథకాలు, ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇళ్లు, బీసీ రిజర్వేషన్లు, ఇలా రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం కష్టపడే వ్యక్తి అని కొనియాడారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పార్టీ కార్యకర్తలు, నేతలు, ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన లో పేదల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో సుర దేవరాజు, వంతడుపుల రాము, గోలి రమణ, నేరెళ్ల శ్రీకాంత్, రాగుల జగన్, రాపల్లి కళ్యాణ్, డాక్టర్ దేవరాజ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ విద్యాలయం పి.టి.సి మెంబర్‌గా కాయితి శంకర్ ఏకంగా ఎన్నిక



రాయికల్ నవంబర్ 08:వాయిస్ టుడే : రాయికల్ పట్టణానికి చెందిన కాయితి శంకర్ ను జవహర్ నవోదయ విద్యాలయం పి.టి.సి.మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కాయితి శంకర్ శనివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. శనివారం చొప్పదండి నవోదయ విద్యాలయం లో పేరెంట్స్ టీచర్స్ జనరల్ బాడి సమావేశం ప్రిన్సిపాల్ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షన జరుగగా ఈ సమావేశంలో పేరెంట్స్ రాయికల్ పట్టణానికి చెందిన కాయితి శంకర్ ను పిసిసి మెంబర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనపై నమ్మకంతో విద్యాలయ పి.టి.సి మెంబర్ గా ఎన్నుకున్నందుకు పేరెంట్స్ కు ప్రిన్సిపాల్ కు కృతజ్ఞతలు తెలిపారు విద్యాలయం అభివృద్ధి కోసం కృషిచేస్తానని కాయితి శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన పేరెంట్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

రామకృష్ణాపూర్ అక్టోబర్ 8 (వాయిస్ టుడే): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం సింగరేణి ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపట్టిన పథకాలు తెలంగాణని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాయని, అదేవిధంగా ముఖ్యమంత్రి సహకారంతో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు పూర్తి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం కళ,నాయకులు గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, నీలం శ్రీనివాస్ గౌడ్, పుల్లూరు కళ్యాణ్, గోపు రాజం,లాడెన్, బత్తుల వేణు యూత్ నాయకులు రామకృష్ణ, బోనగిరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ బై ఎలక్షన్లలో టిఆర్ఎస్ అభ్యర్థిని మాగంటీ సునీత గోపీనాథ్ ను గెలిపించాలని బోరబండ డివిజన్ లో 333,322, బుత్ ఇంచార్జీ లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బి ఆర్ యస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, స్థానిక నాయకులు ఖదీర్ భాయ్, స్థానిక బూత్ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## మానవత దృక్పథం వృద్ధుడి జీవితంలో కొత్త అడుగులు

### వికలాంగుల సంఘం అధ్యక్షుడు మెరుగు శివకృష్ణ, కిరణ్ గుత్తికొండ




కూకట్ పల్లి, నవంబర్ 8(వాయిస్ టుడే): నిరుపేద కుటుంబం మానవత దృక్పథంతో చేసిన సేవా సంస్థల సహాయాన్ని సద్వినియోగం చేసుకుని వారి సేవలను గుర్తుంచుకోవడం ప్రతి నిరుపేద బాధ్యతగా భావించాలని,మేడ్చల్ జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షుడు మెరుగు శివకృష్ణ అన్నారు. సిద్దిపేట జిల్లా చిట్యాల మండలానికి చెందిన 70 ఏళ్ల వృద్ధుడు పోచయ్య షుగర్ వ్యాధి కారణంగా ఒక కాలును కోల్పోయి సంవత్సరం రోజులుగా నడవలేక బాధపడుతున్నాడు. తిరిగి స్వయంగా నడవాలన్న తపనతో మేడ్చల్ జిల్లా వికలాంగుల సంఘ అధ్యక్షుడు మెరుగు శివకృష్ణను సంప్రదించాడు. పోచయ్య వేదన విని, శివకృష్ణ రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్ గుత్తికొండతో చర్చించి, భారత్ వికాస్ పరిషద్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో అతనికి కృత్రిమ కాలును అమర్చించారు. ఈ సందర్భంగా కిరణ్ గుత్తికొండ మాట్లాడుతూ నిరుపేదలకు తోచినంత సాయం చేయడంలోనే నిజమైన ఆత్మసంతృప్తి ఉంటుందని, సంపాదన కంటే సేవే మన జీవిత విలువను నిర్ధారిస్తుందని పేర్కొన్నారు. భారత్ వికాస్ పరిషద్ చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నరేందర్, మధు, స్వామి, రఘును టీవీ హెచ్ ఎస్ఎస్ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు పెద్దగొల్ల నాగరాజు, మహిళా నాయకురాలు యశోద పాల్గొన్నారు.



## మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ కుమార్తె తేజస్వి - తేజ నాయక్‌ల వివాహ వేడుక

### హాజరైన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి.. రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (,వాయిస్ టుడే ప్రతినిధి):– హైదారాబాద్ పట్టణంలోని శామీర్పేట్ ఎస్ ఎన్ ఆర్ పుష్ప కన్వెన్షన్ హాల్లో మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ కుమార్తె తేజస్వి – బి ఆర్ ఎస్ తేజ నాయక్ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి , బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు డా.గాదరి కిశోర్ కుమార్, పైళ్ల శేఖర్ రెడ్డి,బూడిద భిక్షమయ్య గౌడ్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## తండా ప్రజల వద్దకే రేషన్ బియ్యం వెంటనే తండాకే బియ్యన్ని పంపాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాలు**
**జేతురం తండకి రామోజీ నాయక్ తండకి రేషన్ బియ్యం పంపిణీ**
**జిల్లా కలెక్టర్ హనుమంత రావు కి ధన్యవాదములు తెలిపిన తండా ప్రజలు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ):– ములకలపల్లి రేషన్ షాపు నుండి ప్రతి నెల 2 కిలో మీటర్ల దూరం వెళ్లి రేషన్ బియ్యం తీసుకొచ్చుకోవడం ఇబ్బందిగా ఉందని జిల్లా కలెక్టర్ హనుమంత రావుగుర్తించారు. తండ వాసుల ఇబ్బంది గుర్తించి ముల్కలపల్లి రేషన్ షాపు నుండిజేతురం తండా మరియు గొల్లగుడెం రేషన్ షాపు నుండి రామోజీ నాయక్ తండ వాసుల నిమిత్తం వారి తండ లలో సబ్ సెంటర్ లను ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సబ్ సెంటర్ ఏర్పాటు చేసినందుకు గాను తండ వాసు లు జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.



వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
ఆదివారం, 9 నవంబరు 2025



## కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41 వ వర్ధంతి సభ

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 08: రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారత విప్లవద్యమ నేత సిపిఐ ఎంఎల్ పార్టీ అగ్రనేత గోదావరి లోయ ప్రతిఘటన పోరాట నిర్మాత కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి యొక్క 41 వ వర్ధంతి సభ శాంతినగర్ లోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఆదివారం రోజు ఘనంగా నిర్వహించబడును. భారత సమాజాన్ని అర్ధవలస అర్ధ ఫ్యూడల్ బానిసత్వపు సంకెళ్ల నుండి విముక్తి చేయడానికి భారత దేశపు సమాజ పురోగమనానికి తోడ్పాటు కలిగిన నూతన ప్రజాతంత్ర విప్లవ సాధన కర్తవ్యాన్ని నిర్వహించడానికి అంకితమవుదాం విప్లవ కమ్యూనిస్టు ఉద్యమం ఎదుర్కొంటున్న ఎదురుదెబ్బలను విభజనలను అధిగమించడానికి పట్టుదలతో కూడిన అనుభవాలపై ఆధారపడిన సిద్ధాంత రాజకీయ కృషిని సాగించుదాం ప్రజలను వర్గ పోరాటంలోకి వ్యవసాయ విప్లవద్యమ భూ పోరాటంలోకి సమీకరించే దీర్ఘకాలిక కర్తవ్యాలను చేపడతాం అంకితభావంతో కర్తవ్యాలను నిర్వహించుదాం అని కామ్రేడ్ సోమిశెట్టి దశరథం ఏఐఎఫ్టియు న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిరిసిల్లలోని ఏఐఎఫ్టియు న్యూ జిల్లా కార్యాలయంలో అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టియు నాయకులు గుజ్జ దేవదాస్ ఏ సత్తయ్య ,పాక నరసయ్యలు పాల్గొన్నారు.



## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని గాంధీచౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు కేక్ కట్ చేసి కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు అనంతరం గోపి రాజారెడ్డి మరియు మ్యాకల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి అభివృద్ధి కోసం %అఅ% అవిశ్రాంతంగా శ్రమించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉండడం హర్షనీయమని ఆయన రాష్ట్ర భవిష్యత్తు ప్రపంచంలోనే గొప్ప స్థాయిలో తీసుకురావడానికి అనేక సంక్షేమ పథకాలు చేపట్టారని వాటి వలన ప్రజల్లో అద్భుతమైన మార్పుతో పాటు సంక్షేమం సౌలభ్యం హక్కుల రక్షణ జరుగుతుందని ఆయన అన్నారు అనంతరం ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు ఉచిత బస్సు ప్రయాణం ఉచిత కరెంట్ బిల్లు తదితర ప్రభుత్వ పథకాల గురించి ప్రజల్లో అవగాహన ఉండాలని వారు సూచించారు

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజరెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మ్యాకల రమేష్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, పట్టణ సీనియర్ నాయకులు ఎద్దండి భూమరెడ్డి ,బాపురపు నరసయ్య,కటిపెల్లి రాంరెడ్డి, బత్తిని భూమయ్య, అత్తినేని గంగారెడ్డి,బొంగిని భూమగౌడ్ ,గడ్డం గంగిరెడ్డి, చింతలపెల్లి గంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి ,నాగిరెడ్డి తిరుపతి ,రాజరెడ్డి, నాగేష్ కొమురయ్య,కసావేని రాజేష్, కట్ల నర్సయ్య,తలారి రాజేష్ ,కుశనపెల్లి అశోక్ ,ఏలేటి రాజేందర్,శ్రీకాంత్ ,ఏనుగంటి రవి ,మల్లయ్య,గుండేటి ఆనందం,రాజేందర్,కడకుంట్ల నరేష్,ఎల్లేష్,దువ్వాక రాజరెడ్డి,నాగుల మహేష్,ఆఫీజ్ ,బత్తిని నాగరాజు,రాకేష్ నాయక్ ,సాగర్,సంతోష్,పోతు శ్రీను, రాజీవ్,సందేల గణేష్,బొదాసు జలపతి , బొద్దుల శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## అమరవీరుల వర్ధంతి సభలను జయప్రదం చేయండి

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 8బీ నవంబర్ 1 నుంచి 9 వరకు అమరవీరుల వర్ధంతి సభలను జరపండి పిలుపులో భాగంగా ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యాలయంలో ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మలుగూరి సుగుణ అధ్యక్షతన జరిగింది. అమరవీరులను స్మరిస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు ఉప్పరబోయిన రాంమ్మూర్తి చేతుల మీదగా జెండానూ ఎగురవేశారు. ఈ కార్యక్రమాన్నిఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి కందగట్ల సురేందర్ మాట్లాడుతూ భూమికోసం భూక్తి కోసం ఈ దేశం విముక్తి కోసం ఎందరో వీరులు దీరోదాతలు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా పీడత ప్రజల కోసం అర్పించారని వీరుల త్యాగాలని మననం చేసుకుంటూ,వారి ఆశయ సాధనలో కంకణ బద్ధులమై పోరాడాలని పిలుపునిచ్చారు. అర్థవలస అర్థ భూస్వామ్య వ్యవస్థను క్రూకటి వేర్లతో పికిలించి దాని స్థానంలో నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం చేయడం కోసం అనేకమంది విప్లవ వీర కిశోరాలు నేల రాలేరని,వారి త్యాగాలు వెలకట్టలేనివని నూతన సమాజం కోసం వారి చూపిన త్యాగాల బాటలో పునరక్కీతం కావాలని అన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో దున్నేవానికి భూమి కావాలని 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిపెట్టేన చరిత్ర విప్లవకారులదని,వారి అసమాన త్యాగాలతో గోదావరి లోయ నెత్తుటి సాక్షాలుగా నిలిచి సాధించి పెట్టిందని గుర్తు చేశారు.

కామ్రేడ్స్ చంద్ర పుల్లారెడ్డి తరిమిల నాగిరెడ్డి కొల్లా వెంకయ్య చారు మజుందార్ వీరితో పాటు అనేకమంది మెరికల్ లాంటి కామ్రేడ్స్ నక్సల్ బరి శ్రీకాకుళం మూషహరి గోదావరి లోయ ప్రతిఘటన అనేక పోరాటాలలో అసువులొడ్డి అమరులయ్యారని అన్నారు. అమరుల త్యాగాలను పునికి పుచ్చుకొని,వారి ఆశయ సాధనలో ప్రయాణించాలని,అప్పుడు మాత్రమే వారికి నిజమైన వారసులుగా ఉంటామని గుర్తుచేస్తూ,అమరుల త్యాగాలు ఎప్పటికీ ప్రజల హృదయాలలో సదా చిరస్మరణీయులుగా వెలుగొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి కోంద్రు ఎల్లయ్య వజ్జ రాము శ్రీను లక్ష్మి కోటయ్య మహేష్ సత్యం సలీం తదితరులు పాల్గొన్నారు.

# టీవీవీపీ ఆసుపత్రులు భేష్

### ఏజెన్సీ ప్రాంతమైన సేవలు అద్భుతం

### సి ఆర్ ఎం- జాతీయ బృందం



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 8: జిల్లాలో వైద్య సేవలు, ప్రమాణాలు పరిశీలించడాని వచ్చిన సి ఆర్ ఎం ( కామన్ రివ్యూ మిషన్) బృంద సభ్యులు దాక్టర్ జి బి సింగ్ రాష్ట్ర స్థాయి లో నిన్న ప్రభుత్వానికి ఇచ్చిన నివేదిక లో జిల్లాలో తాము పరిశీలించిన ఇల్లందు, భద్రాచలం ఆసుపత్రుల సేవలపై ప్రత్యేక ప్రస్తావన తెచ్చారు .మారుమూల ప్రాంతాల్లో సైతం స్పెషలిస్ట్ వైద్య సేవలు అద్భుతంగా అందుతున్నాయని, మంచి ప్రమాణాలు సైతం పాటిస్తూ నాణ్యమైన వైద్యం అందిస్తున్నారని కొనియాడారు . అన్ని స్థాయిలలో సిబ్బంది సైతం ఎంతో శ్రద్ధ,అంకిత భావంతో తో సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఆసుపత్రులలో అన్ని వార్డుల ను క్షుణ్ణం గా పరిశీలించినప్పుడు చాలా మంది రోగులతో తాము మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నామని , వైద్య సేవల పై అందరూ చాలా సంతృప్తిగా ఉన్నారని అన్నారు. ఆసుపత్రులు లో వార్డులు, ఆపరేషన్ థియేటర్ , లేబర్ రూమ్ లు చాలా బాగా నిర్వహిస్తున్నారని,సానిటేషన్ కూడా బాగుందని కితాబిచ్చారు.జిల్లాలోని డయలిసిస్ సేవలు కూడా చాలా బాగున్నాయని అన్ని సెంటర్స్ లో అన్ని బెడ్స్ నిండి ఉన్నాయన్నా సంగతి తాము గమనించామని తెలిపారు.ఇల్లందు ఆసుపత్రి లో భవన స్థలం తక్కువ ఉన్నప్పటికీ సేవలు స్థాయికి మించి చేస్తున్నారని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో సైతం రేడియాలజిస్ట్ ,మత్తు వైద్యులు , ఇతర స్పెషలిస్ట్ వైద్యులు సరిపడా స్థాయిలో ఉండడం , టిఫా స్కాన్ సేవలు సైతం ఉండడం విశేషం అని తెలిపారు. భద్రాచలం ఆసుపత్రి జిల్లాకే గర్వకారణం అని, 200 పడకలతో ఐసీయూ,ఎస్ ఎన్ సి యు , ఎన్ ఆర్ సి , ఆపరేషన్ థియేటర్ సేవలు అద్భుతంగా ,ఆదర్శంగా ఉన్నాయన్నారు.తీవ్ర స్థాయిలో సిబ్బంది కొరత ఉన్న వాటిని అధిగమించి అక్కడ ఉన్న సిబ్బంది ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని కితాబిచ్చారు.సిబ్బంది కొరత తీరితే మరింత సేవలను అందించే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అన్ని స్థాయిలో ఆసుపత్రిలో ప్రమాణాల విషయం లో నిరంతరంగా శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని సూచించారు.ఆసుపత్రులలో మౌలిక వసతులు , సీ ఎస్ ఆర్ నిధుల వినియోగం ఇతర విషయాలలో జిల్లా కలెక్టర్ మద్దతు, ప్రోత్సాహం బాగుందని వారు తెలిపారు. ఈ సమావేశం లో సి ఆర్ ఎం సభ్యులతో పాటు రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమీషనర్ సంగీత సత్యనారాయణ, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ కుమార్,డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్, భద్రాద్రి జిల్లా డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు,డీఎంహెచ్ ఓ డాక్టర్ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## రాజమండ్రి శిక్షణకు 11 మంది ఎంపిక

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 8: భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్‌లో శనివారం ఉదయం 10 గంటలకు ఎస్–20 గదిలో ఒరియెంటేషన్ ఎంపిక పరీక్ష నిర్వహించారు. డ్రాయింగ్ టెస్ట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఆధారంగా మూడు నెలల రెసిడెన్షియల్ మల్టీపర్పస్ అసిస్టెంట్ ఫర్నిచర్ ప్రొడక్షన్ అండ్ ఇన్‌స్టాలేషన్ కోర్సుకు అభ్యర్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేశ్ వీ. పాటిల్ యువత ఈ శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని నైపుణ్యంతో ముందుకు సాగాలని సూచించారు.

రాజమండ్రిలో సోమవారం ప్రారంభమయ్యే ఈ శిక్షణ కోసం మొత్తం 11 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. శిక్షణ పొందనున్న వారికి కల్పించే సదుపాయాలు: ప్రతి అభ్యర్థికి 5,000 రిజిస్ట్రేషన్ ఫీజు ను జిల్లా యంత్రాంగం భరిస్తుంది. వసతి భోజనం పూర్తిగా ఉచితంగా కల్పించబడుతుంది. శిక్షణ పూర్తయ్యిన తర్వాత 15,000/- నెల వేతనంతో 6 నెలల అప్రెంటిస్‌షిప్ అవకాశం ఉంటుంది, అనంతరం 100% ప్లేస్‌మెంట్ అవకాశాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఎన్ ఎస్ టి ఐ- ఎఫ్ ఎఫ్ ఎస్ సి ఆధ్వర్యంలో జరిగిన మొదటి విడతలో 8 మంది శిక్షణ పూర్తి చేసి ప్రస్తుతం అప్రెంటిస్‌షిప్‌లో ఉన్నారు. రెండవ విడతలో 19 మంది అభ్యర్థులు ఇప్పటికే ఎంపికయ్యారు. జిల్లా యువత ఈ శిక్షణ అవకాశాన్ని ఉత్సాహంగా వినియోగించుకుంటున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకయ్య ఏపీఎం, సైదేశ్, ఈడియం, దిలీప్, నందు, ర్యాంపు కోఆర్డినేటర్స్, జేఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్‌లో ప్రజల ప్రాణాల కంటే లైసెన్సులే ముఖ్యమా?

### - పి.రాములు నేత, జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు

ఝరాసంగం, నవంబర్ 8: జహీరాబాద్ పట్టణం రోజురోజుకు అభివృద్ధి చెందుతూ వాణిజ్య కేంద్రంగా మారుతున్నప్పటికీ, ఆ అభివృద్ధి వెనుక భద్రతా ప్రమాణాలపై పెరిగిన నిర్లక్ష్యం తీవ్రమైన ఆందోళనకు గురిచేస్తోంది.పట్టణంలో పెట్రోల్ బంకులు, షాపింగ్ మాల్స్, మిఠాయి తయారీ దుకాణాలు, హెూటల్స్, లాడ్జీలు వంటి సుమారు 500 పైగా వ్యాపార సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి.వీటిలో చాలా వరకు కనీస అగ్ని మాపక పరికరాలు, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు, గ్యాస్ సేఫ్టీ మెకానిజమ్స్ వంటి ప్రమాణాలు పాటించకుండానే పనిచేస్తున్నాయి.అగ్నిమాపక శాఖ అధికారులు పరిశీలన చేయకుండా కేవలం పత్రాల ఆధారంగా అనుమతులు ఇవ్వడం, ప్రతి సంవత్సరం లైసెన్స్ రిన్యువల్స్ జరపడం ద్వారా ప్రజల ప్రాణ భద్రతను కాగితాలకే పరిమితం చేశారు.షాపింగ్ మాల్స్ నిర్మాణానికి ఫైర్ ఇంజిన్ తిరగడానికి సరైన స్థలం ఉండాలన్న నిబంధనను కూడా పక్కన పెట్టి అనుమతులు మంజూరు చేయడం, వ్యవస్థలో ఉన్న అవినీతి ఎంత లోతుగా వేరూలేసిందో చూపిస్తోంది.మున్సిపల్ శాఖ, విద్యా సంస్థల యాజమాన్యాలు, స్థానిక అధికారులు అందరూ ఈ నిర్లక్ష్యపు గొలుసులో భాగమవుతున్నారు.ప్రైవేట్ పాఠశాలల్లో భద్రతా ప్రమాణాలు లేకుండా తరగతులు నిర్వహించడం, గ్యాస్ సిలిండర్ల మధ్య వంటశాలలు నడపడం, పెయింట్ మరియు హార్డ్వేర్ గోదాముల్లో అగ్ని మాపక పరికరాలు లేకపోవడం వంటి పరిస్థితులు ఏ క్షణమైనా ప్రమాదాలకు దారితీయవచ్చు. జహీరాబాద్ పోలీసులు కొన్ని సంస్థలపై కేసులు నమోదు చేసినా, వ్యవస్థలో భయం లేకపోవడం వల్ల మార్పు కనిపించడం లేదు. ప్రజలు ఇప్పుడు స్పష్టమైన సందేశం ఇస్తున్నారు “కార్యాలయాల్లో కూర్చుని సంతకాలు చేయడం కాదు, భద్రతా పరిశీలన కోసం ఫీల్డ్‌లోకి రండి.” ప్రమాదం జరిగిన తర్వాత విచారణలు, పరిహారాలు ప్రకటించడం కాకుండా, ముందస్తుగా చర్యలు తీసుకోవడం ప్రభుత్వ ధర్మం కావాలి. ప్రజల ప్రాణాలు ఫైలుల కంటే విలువైనవని అధికారులు గుర్తించే రోజు ఎప్పుడు వస్తుందో జహీరాబాద్ వేచి చూస్తోంది.

## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

### రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

### బాలానగర్ పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం పరిశీలన



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ, నవంబర్ 08: రాజన్న సిరిసిల్ల జిల్లాలో రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని బాలానగర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు.ముందుగా రైతులు కొనుగోలు కేంద్రంలో పోసుకున్న ధ్యానం కుప్పలను పరిశీలించి, ధాన్యం ఎప్పుడు తీసుకువచ్చారు? స్థానికంగా కల్పించిన వసతులపై రైతులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా లో ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో మొత్తం 238 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు 48,325 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రామక్రిష్ణ, అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.



## సిరిసిల్ల పీజీ విద్యార్థిని కొంపెల్లి వీణకి గోల్డ్ మెడల్

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 08: రాజన్న సిరిసిల్ల జిల్లాలో “కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయం” లో నవంబర్ 7వ తేదీన నిర్వహించిన 2వ స్నాతకోత్సవం సందర్భంగా ప్రకటించబడిన అవార్డ్ లలో “వికాస్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల” సిరిసిల్ల పట్టణం సంజీవయ్య నగర్ కి చెందిన పీజీ విద్యార్థిని కొంపెల్లి వీణ కి గోల్డ్ మెడల్ గెలుచుకుంది. 2022-23 విద్యా సంవత్సరంలో ఎంఎస్సి(మాథమాటిక్స్) విభాగంలో అత్యధిక మార్కులు సాధించినందుకు గోల్డ్ మెడల్ నీ గెలుచుకుంది. ఈ సందర్భంగా వికాస్ కళాశాల ప్రిన్సిపల్ గుగ్గిళ్ళ జగన్ గౌడ్, అధ్యాపకబృందం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో సన్మానం చేసి అభినందనలు తెలిపారు.



## ఉమ్రా యాత్రకు యాత్రకు ఝరాసంగం వాసులు వెళ్తున్న, ఝరాసంగం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమంతరావు పాటిల్

వాయిస్ టుడే సంగారెడ్డి జిల్లా ఝరాసంగం,, నవంబర్ 8:- ఝరాసంగం వాసులుసౌదీ అరేబియాలోని ఉమ్రా యాత్రకు వెళుతున్న ఝరాసంగం గ్రామానికి చెందిన షౌకత్ అలీ మరియు జాకీర్ లను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు రుద్రప్ప పాటిల్, నాయకులు అశ్రాఫ్ అలీ, లాఖత్ అలీ, అంజత్ ఇస్మాయిల్. డాక్టర్ రామయ్య హనుమంత్ రెడ్డి.శ్రీనివాస్ రెడ్డి ఆన్సర్. ఫక్రుద్దీన్. కృష్ణ. ఎస్కే ఖయ్యూం. ఎండి మౌలానా. శశికాత్ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే విజయ రమణారావు జన్మదిన వేడుకలు

**- సుల్తానాబాద్‌లో మహా అన్నదానం నిర్వహణ**

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా నవంబర్-08 వాయిస్ టుడే: అపూర్వ సోదరులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ల జన్మదిన వేడుకలు సుల్తానాబాద్ పట్టణం లోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యకర్తలు పెద్ద సంఖ్యలు హాజరై విజయ రమణారావు కు మద్దతుగా నినాదాలు చేశారు. అలాగే, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే విజయ రమణారావు జన్మదినం పురస్కరించుకొని సీఎం, ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలుపుతూ పట్టణంలోని రాజీవ్ రహదారి వెంట, ప్రధాన రోడ్లపై, రహదారులను హోర్డింగులు, ఫ్లెక్సీలతో నింపి వేసి వారిపై అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే విజయ రమణారావు ల పుట్టినరోజు ఒకే రోజు కావడం వారి అభిమానులు అందరికీ ఎంతో ఆనందదాయకమన్నారు. ఇద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యానికి నిదర్శనమని చెప్పారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ రోజుకు పద్దెనిమిది గంటలు ప్రజా సేవలో నిమగ్నమై ఉంటారని కొనియాడారు. ఎమ్మెల్యే విజయరామరావు పెద్దపల్లి నియోజకవర్గానికి రైతు బాంధవుడిగా, పేద, మధ్యతరగతి కుటుంబాలకు పెద్దన్నగా అండగా ఉంటున్నారన్నారు. ప్రజా నాయకుడిగా కాకుండా ప్రజా సేవకుడిగా రాష్ట్రంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఇలాంటి విజయ రమణారావు ఎమ్మెల్యేగా ఉండటం నియోజకవర్గ ప్రజల అదృష్టమని అన్నారు. ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, దన్నాయక్ దామోదరావు, పన్నాల రాములు, పడాల అజయ్ గౌడ్, కల్ల పల్లి జానీ, మాజీ సర్పంచ్ సత్యనారాయణ రావు, ఎం.రవీందర్, కందుకూరి ప్రకాష్ రావు, పెద్దన్న అంతటి సాగర్, అంతటి లక్ష్మణ్, అభినవ్ గౌడ్, డి. శ్రీనివాసరావు, అమిరిశెట్టి రాజలింగం, అమిరిశెట్టి తిరుపతి, పీకే ప్రభాకర్ , మెంగాని శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ లు దున్నపోతుల రాజయ్య, నిషాద్ రఫీక్, చింతల సునీత, డి. మధు, విష్ణు, మోబిన్, ఫరూక్, బాబార్, వసీం, ఆసిఫ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమీనుద్దీన్ తదితరులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుట్టినరోజు ఘనంగా శుభాకాంక్షలు

**ఝరాసంగం మండల్ యుత్ కాంగ్రెస్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఇస్రాహుల్ హక్**



వాయిస్ టుడే సంగారెడ్డి జిల్లా ఝరాసంగం, నవంబర్ 8 : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఈరోజు (నవంబర్ తన 56వ జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నా. ఝరాసంగం మైనార్టీ మండల్ వైస్ ప్రెసిడెంట్ యుత్ కాంగ్రెస్ ఇస్రావుల్ హక్ మాట్లాడుతూ ఈరోజు జన్మదిన వేడుకలు జరుపుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా గర్రెపల్లిలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే విజయ రమణారావు జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్, నవంబర్ 8 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గర్రెపల్లి మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు పడాల అజయ్ మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి, పెద్దపల్లి ప్రజల మనసు గెలుచుకున్న విజయ రమణా రావు కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గర్రెపల్లి మాజీ సర్పంచ్‌లు సత్యనారాయణ రావు, వీరగోని రమేష్ గౌడ్, ఐతరాజ్‌పల్లి మాజీ సర్పంచ్ వెంకన్న, సింగిల్ విండో వైస్ చైర్మన్ దీకొండ శ్రీనివాస్,సింగిల్ విండో డైరెక్టర్ వెంకన్న పటేల్, సింగిల్ విండో మాజీ చైర్మన్ కళ్లేపల్లి జానీ,గర్రెపల్లి మాజీ ఉప సర్పంచ్ మధు, కాంగ్రెస్ నాయకులు చక్రధర్, రాజిరెడ్డి, కొమురెల్లి, పులి లచ్చయ్య గ్రామ పెద్దలు , ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# బీసీ గురుకులంలో ముగిసిన జిల్లా స్థాయి క్రీడా పోటీలు




నాగార్జునసాగర్ నవంబర్ 8 (వాయిస్ టుడే): మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఈనెల 6న పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైన అండర్ 17 విభాగ జిల్లాస్థాయి క్రీడా పోటీలు శనివారం తో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ప్రాంతీయ సమన్వయ అధికారి స్వప్న, ఎంఈఓ తరి రాము ముఖ్య అతిథులుగా విచ్చేసి గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. వివిధ విభాగాల్లో గెలుపొందిన జట్లు, క్రీడాకారుల వివరాలు. కబడ్డీలో అనంతరం జట్టు ప్రథమ, నేరేడుచర్ల జట్టు ద్వితీయ బహుమతిని సాధించింది. కోకోలో కొల్లి ముంతలపాడు జట్టు ప్రథమ నాగార్జున సాగర్ జట్టు ద్వితీయ బహుమతిని సాధించింది. వాలీబాల్ లో అనంతారం జట్టు ప్రథమ, పోచంపల్లి జట్టు ద్వితీయ బహుమతిని సాధించాయి. టెన్ని కాయిట్ లో అనంతారం జట్టు ప్రథమ మునుగోడు జట్టు ద్వితీయ బహుమతిని సాధించింది. చెస్ లో అనంతారం జట్టు ప్రథమ, నాగార్జునసాగర్ జట్టు ద్వితీయ బహుమతిని సాధించాయి. . ఇక అథ్లెటిక్స్ విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో నాగార్జునసాగర్ కు చెందిన ఎం గణేష్ ప్రథమ, నేరేడుచర్లకు చెందిన ఎస్ హేమంత్ ద్వితీయ, అనంతారంకు చెందిన ఆనంద్ తృతీయ బహుమతి సాధించారు. 200 మీటర్ల పరుగు పందెంలో నాగార్జున సాగర్ కు చెందిన ఎం గణేష్ ప్రథమ అనంతరం కు చెందిన కే ఆనంద్ ద్వితీయ పోచంపల్లి కి చెందిన డి పవన్ తృతీయ బహుమతి సాధించారు. 400 మీటర్ల పరుగు పందెంలో అనంతారం కు చెందిన కే ఆనంద్ ప్రథమ జే వికేష్ ద్వితీయ పోచంపల్లికి చెందిన పవన్ తృతీయ బహుమతులు సాధించారు. 800 మీటర్ల పరుగు పందెంలో అనంతరం కు చెందిన బన్నీ ప్రథమ వికేష్ ద్వితీయ నాగార్జునసాగర్ కు చెందిన రంజిత్ తృతీయ బహుమతులు సాధించారు. 1500 మీటర్లలో అనంతరం కు చెందిన జె.వికేష్ ప్రథమ నాగారంకు చెందిన పి అనిల్ ద్వితీయ పోచంపల్లికి చెందిన దత్త సాయి తృతీయ బహుమతులు సాధించారు. లాంగ్ జంప్ మూసికి చెందిన బాణవత్ చంద్ర ప్రథమ అనంతారం కు చెందిన జై వికేష్ ద్వితీయ పోచంపల్లికి చెందిన చంటి తృతీయ బహుమతులు సాధించారు. హై జంప్ కొల్లి ముంతల పాడుకు చెందిన అరవింద్ ప్రథమ మునుగోడు కు చెందిన ఎం శివ ద్వితీయ ఆత్మకూరుకు చెందిన శివ చరణ్ తృతీయ బహుమతులు సాధించారు. షాట్ పుట్ అనంతారంకు చెందిన ఎస్ అరవింద్ ప్రథమ ఆత్మకూరుకు చెందిన జస్వంత్ ద్వితీయ నేరేడుచర్లకు శ్రీను తృతీయ బహుమతి సాధించారు డిస్కస్ త్రో లో అనంతరం కు చెందిన ఎస్ అరవింద్ ప్రథమ మునుగోడుకు చెందిన వినయ్ వర్ధన్ ద్వితీయ చిలుకూరుకు చెందిన అభిరామ్ తృతీయ బహుమతులు సాధించారు. దీనిలో అనంతరం కు చెందిన జే వికేష్ వ్యక్తిగత ఛాంపియన్ షిప్‌గా నిలిచాడు.



## సామాజిక తెలంగాణ సాధన దిశగా జాగృతి పోరాటం

**- రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా నవంబర్-08 వాయిస్ టుడే: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, తెలంగాణ పునర్నిర్మాణం కోసం సామాజిక తెలంగాణ లక్ష్యంగా ముందుకు సాగుదామని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం హైదరాబాద్ జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా తెలంగాణ జాగృతి అధ్యక్షులు కోదాటి శ్రీనివాసరావు నేతృత్వంలో సుల్తానాబాద్ కు చెందిన సీనియర్ నాయకులు యాదవ సంఘం అధ్యక్షులు తాత సదానందం యాదవ్, సహకార ఉద్యోగుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు బొంగుని శంకరయ్య గౌడ్, రజక సంఘం నాయకులు నిట్టూరి సంపత్ లను జాగృతి కండువా కప్పి కవిత సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమాల ఖిల్లా పెద్దపెల్లి జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. జాగృతి నేతృత్వంలో కార్మిక,కర్షక, మహిళా తదితర రంగాల్లో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. తెలంగాణ జాగృతిలో చేరిన తాత సదానందం యాదవ్, బొంగోని శంకరయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు శ్రమించినట్లుగానే, పెద్దపెల్లి జిల్లాలో జాగృతి బలోపేతానికి కృషి చేయడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామని వారు వెల్లడించారు..



## ఆర్.ఎం.పి & పి.ఎం.పి అసోసియేషన్ మండల అధ్యక్షులుగా సత్యనారాయణ ఏకగ్రీవం

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 08 : రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సత్యనారాయణ గంభీరావుపేట్ మండలం %=వీూధూవీూ% అసోసియేషన్ మండల అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికైనందున నేడు వారి స్వగృహానికి వెళ్లి హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలిపి చిరు సన్మానం చేసిన బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి,ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడె రమేష్, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు వాజిదు హుస్సేన్,మాజీ మండలాధ్యక్షులు గంట అశోక్, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, మండలం ఉపాధ్యక్షులు ఎలేందర్, మోహన్ సీనియర్ నాయకులు పత్తి స్వామి, నాగరాజుగౌడ్ ,సర్వోత్తమ్ దేవేందర్ యాదవ్, వంతడుపుల సుధాకర్, నర్సింలు రాజు, నవీన్ దేవేందర్ యాదవ్, పుల్య నాయక్ రాజేష్, రాజు, హరీష్, స్థానికనాయకులు పాల్గొన్నారు.

## మోకిల రైతు వేదికలో కిషోర్ బాలికల సమావేశం



చేవెళ్ల...నవంబర్ 8(వాయిస్ టుడే)శంకర్ పల్లి మోకిలా రైతువేదికలో కిషోర్ బాలికల మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 100 మంది కిషోర్ బాలికల సంఘాల ప్రతినిధులు సమావేశానికి రావడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్ వి ఫౌండేషన్ కోఆర్డినేటర్ భాస్కర్ మోకిలా పి.ఎస్.పి ఎస్సై పద్మ మాట్లాడుతూ... ఆడపిల్లలపై జరుగుతున్న అరాచకాలు గురించి మాట్లాడడం ఆడపిల్లలందరూ చదువుకొని, ఎదగాలి పై స్థాయిలో ఉండాలని, గట్టిగా నిలబడి సాధించాలి ఆడపిల్ల తమ లక్ష్యాన్ని చేరుకునే వరకు చదువులకు ఎన్ని అడ్డంకులు వచ్చినా చదువును ఆపకూడదు అని అన్నారు. ఆడపిల్లల లైంగిక వేధింపుల నిరోధానికి రక్షణకు పిఓసిఎస్ఓ చట్టం ఉందని వివరించారు. ఏపిఎం రవీందర్ మాట్లాడుతూ ఆడపిల్లల సంఘాలతో ప్రభుత్వం స్నేహ కార్యక్రమాన్ని ప్రారంభించిందని, అందులో మీరంతా పాలు పంచుకోవాలని మేము ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవుతామని చెప్పారు. టీఏఎస్ఎస్ లీడర్స్ మాట్లాడుతూ మా నినాదం ప్రమాణత్వసాధన ఆడపిల్లలపై జరిగే అన్ని రకాల హింసలు ఇక చాలు అని సమాజానికి తెలియజేయడం. ప్రభుత్వాల నినాదాలతో మార్పులు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో తల్లుల సంఘం అధ్యక్షురాలు లక్ష్మీ తెలంగాణ ఆడపిల్లల మానవత్వ సమైక్య స్టేట్ కమిటీ లీడర్ మానస, భవ్య టంగుటూరు హాస్పిటల్ డాక్టర్ పాల్గొనడం జరిగింది. ఎంఈఎఫ్ కార్యకర్తలు టీ మంగా ఎం మంగ విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



## రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవ ప్రారంభం

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 08 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు తేది: 22-10-2025 (బుధవారం) నుండి తేది: 20-11-2025 (గురువారం) వరకు సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం 18వ రోజు భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. భీమేశ్వర స్వామి ఆలయ దేవాలయంలో సేవా సమితి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను అలరించారు. కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం ప్రతి రోజూ సాయంత్రం 6:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుహాసినీలకు ఆలయ అర్చకులు మరియు ఆలయ ఉద్యోగులు చేతుల మీదుగా వాయనం పసుపు కుంకుమ అక్షింతలు గాజులు స్వామివారి ఫోటోను అందజేయడం జరిగినది.

## రామాలయానికి పల్లకి బహుకరణ

హుజూర్ నగర్ నవంబర్ 08 (వాయిస్ టుడే ప్రతినిధి) హుజూర్ నగర్ మండలం లింగగిరి గ్రామంలోని రామాలయానికి స్థానిక భక్తులైన బబ్బెళ్లపాటి వెంకట రామారావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు శనివారం టేకు పల్లకి బహుకరించారు. మొదట ఆలయ సాంప్రదాయం ప్రకారం విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, కంకణ ధారణ చేశారు. నూతనంగా తయారు చేయించిన పల్లకికి సంప్రోక్షణ చేసి పూలమాలలతో, మామిడి తోరణాలతో అలంకరించారు. సీతా,లక్ష్మణ సమేత రామచంద్రస్వామి పల్లకిలో వేంచేసి దేవాలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షణ గావించారు. భక్తులే బోయిలుగా దేవాలయంలో జరిగే వివిధ ఉత్సవాలలో, పండుగలలో ఈ పల్లకి వినియోగిస్తారని ఆలయ అర్చకులు తెలిపారు. దాదాపుగా 50,000 వేల విలువగల టేకు కలప పల్లకి శనివారం దేవాలయానికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దామోదరా చార్యులు, అరుణకుమారి, వెంకట విశ్వనాథ రావు, నాగ మల్లేశ్వరి, వెంకట సాయి మహేశ్వర్, వెంకట విహిత, మరియు భక్తులు మహిళలు పాల్గొన్నారు. అనంతరం దాతను స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి, ప్రసాదం అందించారు.



# రాజ్యాంగ హక్కుల సాధన, రాజ్యాంగ రక్షణకై ఛలో ఢిల్లీ!

**ఆరె కిశోర్**
**హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్**



వాయిస్ టుడే ప్రతినిధి నవంబర్ 9 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు విలేకరుల సమావేశంలో జాతీయ మాల మహానాడు ఈరోజు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపు మేరకు నవంబర్ 26న రాజ్యాంగ హక్కుల సాధన కోసం "ఛలో ఢిల్లీ" కార్యక్రమ కరపత్ర ఆవిష్కరణ ఈరోజు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఛలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ముఖ్యఅతిథిగా జాతీయ మాల మహానాడు హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆరె కిశోర్ హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన దినం నవంబర్ 26 రోజే ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రాజ్యాంగ హక్కుల సాధన సభ జరపడం జరుగుతుందని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశానిలో పౌరులకు హక్కులు మరియు వారి ఓటు హక్కుతోనే ప్రజాస్వామ్యాన్ని ఏర్పరచుకునే అవకాశాన్ని ఈ దేశానికి సుస్థిర మహోత్తర రాజ్యాంగాన్ని అందిస్తే రాజ్యాంగం అమల్లోకి వచ్చి 77 సంవత్సరాలైనా పాలకులు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా దళితులపై దాడులు వారి హక్కుల భంగన కల్పిస్తూ పాల్పడుతున్నారు, ఉదాహరణకి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గావాయ్ పై సుప్రీం కోర్ట్ లోనే మతోన్మాద లాయర్ షూ విసరడం ఒక దేశ అత్యున్నత పదవిలో ఉన్న దళితులకే ఈ పరిస్థితి ఉంటే ఇక దేశంలో ఉన్న సామాన్య దళితుల పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు, అదేవిధంగా మాల జాతికి ఏ సమస్య వచ్చినా వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ భద్రాచలం నుంచి హైదరాబాద్ వరకు చారిత్రాత్మకంగా సుమారు 1200 కిలోమీటర్ల మహా పాదయాత్ర చేసి ముగింపు రోజు 10 లక్షల మందితో మహాసభ జరిపి ఈ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తేవడం జరిగింది, అదేవిధంగా మొన్నటికి మొన్న మాలల, అనుబంధ కులాల విద్య ఉపాధి అవకాశాలను G.O. 99 ద్వారా తీవ్రమైన అన్యాయం జరుగుతుంటే జీవో నెంబర్ 99 ని సవరించి రోస్టర్ విధానా న్ని సవరించాలని రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం పెద్ద ఎత్తున జరిపి ఈ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం జరిగింది, పై విధంగా మాలలకు మరియు దళితులకు ఏ సమస్య వచ్చినా అంబేద్కర్ వారసులుగా ముందుంటూ జాతీయ మాలమహానాడు రాష్ట్రస్థాయిలోనే కాదు ఢిల్లీ వీధుల్లో సైతం నిరసన కార్యక్రమాలు చేయాలని నిర్ణయించుకొని ఈ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాజ్యాంగ హక్కుల సాధన సభ ద్వారా పలు డిమాండ్స్ తో నవంబర్ 26వ తేదీన ఢిల్లీ జంతర్ మంతర్ లో నిర్వహించుకోవడం జరుగుతుంది, కాబట్టి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మాలలు మాల అనుబంద కులాల మరియు దళిత నాయకులు, కార్యకర్తలు , పెద్ద ఎత్తున సిద్దిపేట జిల్లా ఇన్చార్జ్ జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నరాజు ఆధ్వర్యంలో భారీగా ఢిల్లీకి తరలాలని పిలుపునివ్వడం జరిగింది, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాలలు మాల అనుబంద కులాల ప్రతినిధులు మరియు దళిత నాయకులంతా నవంబర్ 25, 26 తేదీలలో జరిగే ఢిల్లీ నిరసన కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది.

డిమాండ్లు: పార్లమెంట్ కు అంబేద్కర్ పేరు పెట్టాలి. జాతీయస్థాయిలో మాల, మహార్ అనుబంధ కులాల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి. శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, రోస్టర్ జీవో నెం. 99, జీవో నెం. 29 రాజ్యాంగ వ్యతిరేకం తక్షణమే పునః సమీక్షించాలి. (నవంబర్ 25న ఢిల్లీలో నిరసన) ప్రైయివేటు రంగంలో రిజర్వేషన్ల చట్టం తీసుకురావాలి. ఎస్సీ రిజర్వేషన్ల శాతాన్ని 15% నుండి 20% శాతానికి పెంచాలి. దళితులపై దాడులను అరికట్టి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. న్యాయస్థానాల్లో రాజ్య సభలో రిజర్వేషన్లు అమలు చేయాలి. భారత రాజ్యాంగాన్ని అన్ని ప్రాంతీయ భాషల్లో నాన్-డీటైయిల్డ్ గా విద్యార్థులకు అందించాలి. కరెన్సీ నోట్లపై భారతరత్న అంబేద్కర్ ఫోటోను ముద్రించాలి. బ్యాగరి, కాటికాపరులకు జాతీయస్థాయిలో తగిన గుర్తింపుతో పాటు కేంద్ర ప్రభుత్వం గౌరవ వేతనం అందించాలి. ఎస్సీ ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల సహకారాలు అందించాలి. రాజ్యాంగ పీఠికను ప్రేయర్లలో తప్పకుండా చదివేల చేయాలి. లాంటి డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం ఉంటుందన్నారు. నవంబర్ 26న జరిగే ఛలో ఢిల్లీని విజయవంతం చేయడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలిని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మీడియా సెల్ కన్వీనర్ జాల శ్రీనివాస్ జై భీమ్ సైనిక్ దళ్ హుస్నాబాద్ మండల అధ్యక్షులు దుంద్ర సుమన్, అక్కన్నపేట మండల బాధ్యులు గిరిమల గిరిప్రసాద్, కోహెడ మండల నాయకులు పాక శ్రీనివాస్, హుస్నాబాద్ మండలం నాయకులు సావుల రమేష్,డ్యాగల సతీష్ , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఉప ప్రధాని ఆద్వాని జన్మదిన వేడుకలు




జమ్మికుంట నవంబర్ 8 (వాయిస్ టుడే): మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వాని జన్మదిన వేడుకలను శనివారం రోజు జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు,మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ లు మాట్లాడుతూ లాల్ కృష్ణ అద్వాని భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ రూపకర్తల్లో ఒకరని, బిజెపి ఆవిర్భవించిన తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బిజెపి 2 పార్లమెంటు స్థానాలు గెలవడం జరిగిందని, ఆనాడు దేశంలోని అనేక రాజకీయ పార్టీలు బిజెపికి ఈ దేశంలో స్థానం లేదని వ్యంగ్యంగా మాట్లాడినప్పటికీ మొక్కవోని ఆత్మవిశ్వాసంతో బిజెపి పార్టీ బలోపేతం కోసం అటల్ బిహారీ వాజ్ పాయ్ తో కలిసి అద్వాని అనేక కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా రామ మందిరం నిర్మాణం కోసం దేశవ్యాప్తంగా లాల్ కృష్ణ అద్వాని చేపట్టిన రథయాత్ర భారతీయ జనతా పార్టీ దేశంలో ఎదుగుదలకు ఎంతో దోహదపడిందని, దేశ రాజకీయాల్లో ఒక చెరగని ముద్ర వేసుకుందని వారు కొనియాడారు. అటల్ బిహారీ వాజ్ పాయ్ నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వంలో ఉప ప్రధానిగా, హోంశాఖ మంత్రిగా అద్వాని కీలక బాధ్యతల్లో పనిచేసి దేశానికి ఎనలేని కీర్తి తెచ్చే విధంగా పనిచేశారని, వాజ్ పాయ్, అద్వాని ల ముందు చూపుతో ప్రోక్రాన్ లో విజయవంతంగా అను పరీక్షలు నిర్వహించి భారతదేశ శక్తి, సామర్థ్యాలను ప్రపంచానికి తెలియజేశారని కొనియాడారు. 1983 బీజేపీ పార్టీ అనే మొక్కను వాజ్ పాయ్, అద్వాని ల నాయకత్వంలో నాటితే అది ఈరోజు వృక్షమై దేశానికి మంచి ఫలాలు అందిస్తుందని సంపత్ రావు కితాబిచ్చారు. వాజ్ పాయ్, అద్వాని ల ఆశయాలకు అనుగుణంగా ఈరోజు నరేంద్ర మోడీ ప్రభుత్వం వికసిత భారత లక్ష్యంగా పనిచేస్తుందని, రాబోయే రోజుల్లో భారతదేశం ప్రపంచానికి విశ్వగురు కాబోతుందని బీజేపీ నాయకులు జోష్యం చెప్పారు. రాబోయే రోజుల్లో ఆధ్వాని ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, బిజెపి పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్,బీజేపీ నాయకులు పల్లపు రవి, కొమ్ము అశోక్, కైలాసకోటి గణేష్, బచ్చు శివకుమార్, ఇటుకాల స్వరూప తూడి రవిచందర్ రెడ్డి, రావుల శ్రీనివాస్, గండికోట సమ్మయ్య, మోడం రాజు, ఠాగూర్ రాకేష్ గర్రెపల్లి నిరుపా రాణి, బూరుగుపల్లి రామ్, శనిరపు రవి, కొండ్లె నాగేష్, పొనగంటి రవికుమార్, యాంసాని సమ్మయ్య, వీణవంక శివ దేవులపల్లి నవీన్, అప్పల రవీందర్, ముకుంద సుధాకర్, గట్టు రాకేష్ మైస భాగ్య, ఆకుల పోచయ్య,ఎర్ర వెంకటేష్, మిల్కూరి రాజు, ఆకుల తిరుపతి, బొంతల అమరేందర్ సిరియాల విజయ్, సుర రమేష్,మహ్మద్ లల్లు, చిలువేరు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపనే ఎర్రజెండా లక్ష్యం

**సీపీఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి..**

**నియోజకవర్గ కమిటీని పార్టీ జిల్లా సమితి గుర్తించదు..**

**మంద పవన్,సీపీఐ జిల్లా కార్యదర్శి,సిద్దిపేట**




వాయిస్ టుడే ప్రతినిధి నవంబర్ 9 హుస్నాబాద్ ప్రతినిధి

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు అన్న బేరి సింగిరెడ్డి భవనంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మంద పవన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..ల దోపిడీ, పీడన,అంతరాలు అసమానతలు లేని సమాజం కోసం,పేద,అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం,సమ సమాజ స్థాపనే ధ్యేయంగా నిరంతరం సిపిఐ పార్టీ పోరాడుతుందని,సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు..శనివారం రోజున హుస్నాబాద్ లోని స్థానిక అణభేరి,సింగిరెడ్డి అమరుల భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.. అనంతరం జరిగిన సిపిఐ అక్కన్నపేట, హుస్నాబాద్,కోహెడ మండలాల కార్యవర్గ,కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు..

ఈ సందర్భంగా మంద పవన్ మాట్లాడుతూ భారత దేశంలో సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిందని, వందేళ్ల సుదీర్ఘ ఉద్యమ స్ఫూర్తితో పీడిత వర్గాల ప్రజలకు, అణగారిన వర్గాల హక్కుల కోసం, అంతరాల్లేని సమాజం కోసం, భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమిస్తుందని,సమసమాజ స్థాపన లక్ష్యంగా కూడు గూడు నీడ లేని ప్రజలకు ఉన్నత వర్గాలతో సమానంగా జీవించే హక్కుల కోసం పోరాడటంలో సిపిఐ పాత్ర ఉందని ఆయన అన్నారు..దేశంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పూర్తిగా నిరంకుశ పాలన సాగిస్తోందని, మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధం అని చెపుతున్న కూడా బూటకపు ఎన్కౌంటర్ లు చేస్తున్నారని,కేంద్ర ప్రభుత్వం ఆ ఎన్కౌంటర్లను ఆపి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ తాము ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజలకు చేరువవుతుందని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు తమ పార్టీ మద్దతిచ్చిందని కచ్చితంగా 30000 మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలవనున్నారని ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పొత్తుతో మూడు మండలాల వ్యాప్తంగా పార్టీ అభ్యర్థులను బరిలో ఉంచుతామని ఆయన తెలిపారు..భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబర్ 26వ తేదీన లక్షలాది మందితో ఖమ్మంలో శతజయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.. ఈ శతజయంతి ఉత్సవాలకు ప్రపంచంలోని 40 దేశాల్లో ఉన్న కమ్యూనిస్టు ప్రతినిధులు, దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి కమ్యూనిస్టు కార్యకర్తలు పార్టీ శ్రేణులు సానుభూతిపరులు పెద్ద ఎత్తున హాజరవుతున్నారని శతజయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగడానికి సిపిఐ రాష్ట్ర సమితి ఏర్పాట్లు చేస్తున్నదని దానిలో భాగంగా ప్రచార జాతాలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. శత జయంతి ఉత్సవాలకు సిద్దిపేట జిల్లా నుండి పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలాలని ఆయన పిలుపునిచ్చారు..అదే విధంగా ఇటీవల హుస్నాబాద్ లో నూతనంగా సిపిఐ నియోజకవర్గ కమిటీని జిల్లా పార్టీకి సమాచారం లేకుండా వేయడం జరిగిందని నియోజకవర్గ కమిటీని జిల్లా పార్టీ గుర్తించదని పార్టీ శ్రేణులు తెలుసుకోవాలని ఆయన అన్నారు..పార్టీ నిబంధనలకు పాటించని నాయకుల పైన పార్టీగా కచ్చితంగా క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు..ఈ సమావేశంలో సిపిఐ అక్కన్నపేట, కోహెడ మండలాల కార్యదర్శులు కొమ్ముల భాస్కర్, వేల్పుల శ్రీనివాస్,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యెడల వనేశ్,జేరిపోతుల జనార్దన్,పిల్లి రజిని,జిల్లా కౌన్సిల్ సభ్యులు బొజ్జపురి రాజు,ముంజ గోపి,నాయకులు కొయ్యడ కొమురయ్య,మిట్టపల్లి మొండయ్య, మాడిశెట్టి శ్రీధర్, రోళ్ల భాగ్య,సుధాకర్, వేల్పుల ప్రసన్న కుమార్, గట్టు బాబు,పిట్టల శ్రీను,బండారు లక్ష్మణ్, జాగిరి బాలయ్య తదితరులు పాల్గొన్నారు..



# పోలీసులను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్న మంత్రి పొన్నం - ABVP

వాయిస్ టుడే ప్రతినిధి నవంబర్ 9 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని స్థానిక శాసనసభ్యులు బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి వినతి పత్రం ఇవ్వడానికి ప్రయత్నించిన విద్యార్థులను పోలీసుల అత్యుత్సాహం ప్రదర్శించి అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాజేష్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న 8500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో అనేక ఆందోళన కార్యక్రమాలు చేసినప్పటికీ ప్రభుత్వం విద్యార్థులను విస్మరించిన కారణంగా స్థానిక శాసనసభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్ కి విద్యార్థుల సమస్యలను విన్నపించడానికి వినతిపత్రం అందజేసి ప్రభుత్వం దృష్టికి రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ సమస్యను తీసుకెళ్లి విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడానికి బయలుదేరిన విద్యార్థి నాయకులను అత్యుత్సాహంతో అడ్డుకొని అరెస్టు చేయడం సరికాదని, హుస్నాబాద్ ప్రాంతంలో విద్యారంగ సమస్యలపై నిరసన తెలిపిన కేసులు బనాయించడం ధర్నాలు చేస్తే జైలుకు పంపడానికి ప్రయత్నం చేయడం బైండ్ ఓవర్ చేయడం కనీసం అడుగుదామంటే అడ్డుకొని అరెస్ట్ చేయడం చూస్తుంటే మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి మీకు విద్యార్థుల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుంది అని అన్నారు. పోలీసులు శాంతిభద్రతలను కాపాడాలని అత్యుత్సాహం ప్రదర్శించడం మంచిది కాదు అని ఈ ప్రజా పాలనలో ప్రభుత్వ కార్యాలయమైన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు విద్యార్థులు వెళ్లే హక్కు లేదా దోపిడిదారుడు బ్రోకర్లు మాత్రమే లోపటికి పోవడానికి అనుమతి ఉన్నదా అని అన్నారు ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని పేద మొదటి తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే దిశగా వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు నెంబర్స్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో నగర కార్యదర్శి చరణ్ నగర ఉపాధ్యక్షులు రాహుల్, రాజు నగర సంయుక్త కార్యదర్శి అంజి, సంతోష్ విద్యార్థులు పాల్గొన్నారు



# బుద్ధవనం సందర్శించిన థాయిలాండ్ బౌద్ధ భిక్షువులు

నాగార్జునసాగర్, నవంబర్, 8 వాయిస్ టుడే ప్రతినిధీ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధవనాన్ని శనివారం నాడు థాయిలాండ్ బౌద్ధ భిక్షువులు సందర్శించారు. కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా లోని సిద్ధార్థ బుద్ధ విహార నుండి బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య సూచన మేరకు నాగార్జునసాగర్ లోని బుద్ధవనం సందర్శించారు. గగన్ మాలిక్ ఫౌండేషన్ మరియు గుల్బర్గా బౌద్ధ విహార సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి దమ్మయాత్ర కోసం ఈ బృందం బుద్ధవనం సందర్శించారు. వీరికి బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దమ్మ చారి శాసన,ఎస్టేట్ ఆఫీసర్ రవిచంద్ర, బుద్ధవనంఆర్ట్స్ మరియు ప్రమోషన్ మేనేజర్ శ్యాంసుందర్రావులు బుద్ధవనం విశేషాలను వివరించారు. బుద్ధవనం సందర్శనలో భాగంగా బుద్ధ చరిత వనంలోని బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించి బుద్ధ వందనం సమర్పించారు. అనంతరం బుద్ధ చరితవనం,జాతకవనం,ధ్యానవనం, స్థూప వనం,మహాస్తుపాలను సందర్శించి బుద్ధ వనంలోని శిల్పాల ఏర్పాట్లపై ప్రశంసించారు. ప్రశాంత వాతావరణంలో అలనాటి బౌద్ధ వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించి వారికి ప్రేరణ కలిగించడం ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. నాగార్జునసాగర్ లోని ప్రశాంత వాతావరణంలో బుద్ధవనాన్ని ఏర్పాటు చేయడం ప్రపంచ బౌద్ధ బిక్షువులకు ఒక ఆరాధన కేంద్రంగా విలసిల్లుతున్నదని అన్నారు. బుద్ధావనం అంతర్ భాగంలోని ధ్యాన మందిరంలో బుద్ధం,సంఘం, బుద్ధం శరణం అనే బుద్ధుని ప్రాథమిక దమ్మ ప్రబోధాన్ని తెలియజేశారు. బుద్ధ ధర్మం గురించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుల్బర్గా నుండి వచ్చిన థాయిలాండ్, కంభోడియా, యు ఎస్ ఏ, భారతదేశానికి చెందిన బౌద్ధ బిక్షులు, ఉపాసకులు పాల్గొన్నారు. వీరిలో థాయిలాండ్ ఉపాసిక లిథ, బుద్ధ విహార గుల్బర్గా నుండి రతన జ్యోతో, నాగార్జునసాగర్ డ్యాం భద్రత అధికారులు శ్రీనివాసరావు, రఘు పర్యాటక శాఖ గైడ్ సత్యనారాయణ పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత

రేగొండ (వాయిస్ టుడే): మండలం లోని భాగిర్తిపేట రోడ్ వద్ద అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ మరియు పౌరసరఫరాలశాఖ అధికారులు పట్టుకున్నారు.నమ్మదగిన సమాచారం ప్రకారం టాస్క్ ఫోర్స్ మరియు సివిల్ సప్లై అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తుండగా భాగిర్తిపేట క్రాస్ రోడ్ వద్ద సమస్యత్మాకంగా కనిపించిన నాలుగు వాహనాలను తనిఖీ చేయగా వాటిలో అక్రమంగా 97 క్వింటాల రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్టు గుర్తించారు.విచారణ అనంతరం ఇట్టి పిడియస్ బియ్యాన్ని కార్డు లబ్ధిదారులనుండి కొనుగోలుచేసి మహారాష్ట్ర కు తరలిస్తున్నట్టు గుర్తించి వాహనాల డ్రైవర్ లు కక్కెర్ల సంపత్,బొజ్జెల భానుచందర్,విజయ్,కట్ట శ్రీను లను అదుపులోకి తీసుకొని రేగొండ పోలీసులకు అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు.ఇట్టి బియ్యాన్ని సమీపంలోని రంగయ్యపల్లి మారుతీ రైస్ మిల్లులో భద్రపరిచినట్టు అధికారులు తెలిపారు.రేషన్ బియ్యాన్ని కొనడం,అమ్మడం చట్టరీత్యా నేరం అని, ఇటువంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.ఈ దాడిలో టాస్క్ ఫోర్స్ డిఎస్పీ ప్రభాకర్ రావు, సివిల్ సప్లై ఆర్ఐ లు భాస్కర్ల రాజు, సురేందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

